యేసుక్రీస్తు అందరికీ ప్రభువు ★

# క్రైస్తవనాడు

ఆధ్యాత్మిక, సామాజిక వార్తా పక్షపత్రిక

**CHRISTAVANAADU**
TELUGU FORTNIGHTLY, REGD. NEWS PAPER

POST BOX NO. : 2, OLD DAIRY FARM POST, ADARSHANAGAR,
VISAKHAPATNAM - 530 040. ANDHRA PRADESH, INDIA.
Call : 9346960601, 9490266640.
christavanaadu@gmail.com & christavanaadu1@yahoo.co.in

సంపుటి : 9 సంచిక : 10
ఎడిటర్ : వై.కనకరాజు
2015 మార్చ్ 1-15 పేజీలు : 8 ₹ : 5


PUBLISHED FROM VISAKHAPATNAM

RNI APTEL / 2006 / 17980
Postal Regd.No. Vsp- 142 / 2015-2017


రాబోవు దినములలో చిరకాలము వరకు నిత్యము సాక్ష్యార్థముగానుండునట్లు నీవు వెళ్లి వారి యెదుట పలకమీద దీని వ్రాసి గ్రంథములో లిఖింపుము ★
వచ్చుతరము తెలిసికొనునట్లుగా ఇది వ్రాయబడవలెను సృజింపబడబోవు జనము యెహోవాను స్తుతించును ★ ఈ మాటలు నమ్మకమును నిజమునైయున్నవి గనుక వ్రాయుమని ఆయన నాతో చెప్పుచున్నాడు ★



ఆనందంలో బేధాలుండవు. మనుషుల్లోనే బేధాలు
- **డా. గరికపాటి నరసింహారావు**



గతాన్ని పట్టుకొని వేలాడేవాడు భవిష్యత్తును పోగొట్టుకుంటాడు
- **జాన్ పి.లాజరస్,** రాజమండ్రి.



నిజం అంగీకరించడానికి ధైర్యం కావాలి
- **జగ్గయ్య,** 'మంచి మనిషి' చిత్రంలో.




రక్షకుడు అనుమాట యేసు అను పదానికి ప్రతిరూపమని పరిశుద్ధ గ్రంథమైన బైబిల్ తెలియజేస్తుంది. ప్రభువైన యేసుక్రీస్తును రక్షకుడని క్రైస్తవులు విశ్వసిస్తారనుటలో ఎటువంటి సందేహము లేదు. రక్షకుడు అనిపించుకొనుటకు లోకంలో ఎవరికైనా ఎన్నో అర్హతలు ఉంటేనేగాని మనం నమ్మం. కాబట్టి మనం ఎవర్నైనా రక్షకునిగా అంగీకరించాలంటే ఆయా అర్హతలున్నవా లేవా అని పరిశీలించి చూస్తాం. ఉంటే నమ్ముతాం.. లేకపోతే తృణీకరించుటకు సందేహించం! ప్రభువైన యేసుక్రీస్తుని గూర్చి, ఆయన రక్షకుడని బైబిలు ప్రకటించుటను గూర్చి కొంతైనా పరిశీలించి వివరించుటయే ఈ శీర్షిక ముఖ్యోద్దేశము. మీరును మీ మీ అభిప్రాయాలను తెలపాలని ఆశిస్తున్నాం.

**2**లో

## 'క్రైస్తవనాడు' స్వస్థతలకు వ్యతిరేకం కాదు

(మొదటి భాగం)

క్రైస్తవబోధకుల్లో అనేకులకు లేఖనావగాహన లేకుండుట వల్ల 'క్రైస్తవనాడు' రాతల్నిబట్టి – 'క్రైస్తవనాడు' స్వస్థతలకు వ్యతిరేకమన్న ప్రచారం చేస్తున్నారు. 'క్రైస్తవనాడు' ఏనాడూ స్వస్థతలకు వ్యతిరేకం కాదు. ఇది అందరూ ఎరగాలన్నది మా కోరిక. చాలా మంది దుర్భోధకులు స్వస్థతల పేరట అమాయక విశ్వాసుల్ని, లేఖనావగాహన సరిగాలేని సేవకుల్ని ఈ విషయంలో మోసం చేయగలుగుతున్నారు. తద్వారా పనికిమాలిన అనగా వాక్య వ్యతిరేక ప్రచారాలు చేస్తూ వ్యాపారస్తులకు మల్లే ధనసంపాదనకై వెంపర్లాడుతున్నారు. అట్టివారందర్నీ ఎందుకు ప్రశ్నించరని మమ్మల్నెందరో అడుగుతున్నారు.

స్వస్థతలు చేస్తున్నామంటూ భ్రమపరచే వారందరూ లేఖన వ్యతిరేకులే. స్వస్థతలు చేస్తామంటూ డబ్బా కొట్టుకుంటూ అమాయక విశ్వాసుల్ని మోసగిస్తున్న బోధకుల్లారా! మీ బలవంతంచేత గాని, వారికి మీ పైనున్న గుడ్డి ఆరాధన వల్లగాని స్వస్థతనొందామని చెప్పేవారెందరో ఉండొచ్చు. వారందరి అడ్రస్సులు 'క్రైస్తవనాడు'కి పంపగలరా? లేకుంటే అదే వేధికపై ప్రకటించగలరా? నిజంగా వారు స్వస్థత పొందితే అడ్రస్సులిచ్చేందుకు వెనుకాడాల్సిన అవసరం ఉండదు. సంతోషంగా ఇస్తారు. వారు పొందిన స్వస్థతను మేం మరింత మందికి 'క్రైస్తవనాడు' ద్వారా చేరవేస్తాం. ఇందుకు మాదిరి మాకు వాక్యమే. "యేసు ఓ వ్యక్తిని స్వస్థపరచి ఎవరికీ చెప్పొద్దన్నారు. అయినా ఆ వ్యక్తి ఆ సంతోషాన్ని అందరితో పంచుకున్నాడు." అతడు చేసింది తప్పు అయితే యేసు అతడ్ని గద్దించే వారే! కాని, గద్దించలేదు. ఈమధ్య టివిల్లో 'న్యూమరాలజీ' అంటూ పేరులో అక్షరాల మార్పుతో మంచి భవిష్యత్తు వస్తుందన్నవారే – తమ వలన బాగుపడినవారంటూ కొందరి అడ్రస్సులు ఫోన్ నెంబర్లు ఇస్తున్నారు. ఇదెందుకు ఇక్కడ ప్రస్తావించానంటే, మా స్వస్థత మాయిష్టం, ఎవరికీ తెలియాల్సిన అవసరం లేదంటూ మాకు అడ్రసులివ్వకుండా తప్పించుకోజాలకుండుటకే.

టివిల్లో చూపబడేట్లు నిజంగా స్వస్థతలు జరిగితే ఇక దేశంలోనే కాదు గాని ప్రపంచంలోనే హాస్పిటల్స్ అక్కర్లేదు. ప్రజలు తీర్థయాత్రలా వీరున్న చోటికి వచ్చేసేవారు. ఊర్లకు ఊర్లే వీరి వాకిట వాలిపోయేవి. ప్రభుత్వాలకు ప్రభుత్వాలే దాసోహమయ్యేవన్నది వాక్యంలో పట్టున్నవారి విమర్శ. అవునో కాదో ఆలోచించండి! ప్రభువే రోగికి వైద్యుడు అవసరమన్నారన్నది గమనార్హం.

### టి వి స్క్రీన్ ముడితే రోగాలు తగ్గవు!


ఇది 'క్రైస్తవనాడు' చాలెంజ్! టివి స్క్రీన్ ముడితే రోగాలు తగ్గాయన్నది అపోహ. భ్రమపరచు ఆత్మకు దాసులే ఆ విధంగా ప్రజల్ని భ్రమకు గురిచేస్తారు. లోగడ బిషప్ అయిన ఓ బోధకుడు సోమవారం ఉదయం వేళలో క్రైస్తవేతర చానల్లో తమ కార్యక్రమాన్ని ప్రసారం చేసేవారు. అప్పటికింకా క్రైస్తవ చానళ్లు తెలుగులో రాలేదు. అప్పటికి 'క్రైస్తవనాడు' ప్రారంభించబడలేదు. నేను చూసిన సంగతి మీకు చెబుతున్నా. ఆ బోధకుడు గుంటూరు వాసి. స్వస్థతలు జరగాలంటే ఆయన అప్పట్లోనే టివి స్క్రీన్‌పై ఓ చెయ్యి, మరో చెయ్యి రోగమున్నచోట పెట్టుకోమనేవారు. ఓ సహోదరుడో ఎవరో ఆయన్ని ఫోన్లో అడిగారట! తన్నెవరో అడిగిన విషయాన్ని ఆయనే ఆ ప్రసారంలోనే తెలిపారు. అందువల్ల ఆయన మాట ఇలా మారింది.. 'ఇకపై మీ చెయ్యి ఒకటి రోగమున్న చోట పెట్టుకోండి, మరో చేయి ఆకాశం వైపు అనగా దేవుని వైపు ఎత్తి ప్రార్థించండన్నారు.' అలా ఎవరో హెచ్చరించితే దేవుని ఎదుట తన్ను తాను తగ్గించుకున్న ఆ దైవజనుడు ఇప్పుడు లేరు. ప్రభువునందు నిద్రించారు. అట్టి గొప్ప దైవజనులున్న తెలుగు రాష్ట్రాలు మనవి. మనకెందుకు లోకాతిశయాలకై వెంపర్లాటలు? ఆలోచించాలి! బైబిలు చెప్పిందే నిజం. దాన్నే నమ్మాలి.

దేవుని వాక్యమే స్వస్థతనిస్తుంది. **'నీ వాక్యమే సర్వశరీరమునకు ఆరోగ్యమునిచ్చును'.** అంటుంది బైబిలు ఆ వాక్యం మన'లో' ఉండాలి. ఉంటే ఏ రోగముంటే మనకేం? దేవుడున్న మన జీవితాలు ఎంత ధన్యమైనవోనన్నది ఎరిగి సేవచేయాలన్నది తెలిపేందుకే మా ఈ రాతలు. ఎలీషా రోగిగానే మరణించారని బైబిలు చెప్పుటలేదా? ఆయన రోగముక్తికై వెంపర్లాడారని ఒక్క వచనమైనా బైబిల్లో ఉందా? దేవుని సేవకై అహర్నిశలు శ్రమించాడాయన. అప్పుడే మనమెలా ఉన్నామో అలాగే దేవుడు తన సేవకు మనల్ని వాడుకోగలరు.

సేవకుల్ని లోకానికి పంపుతూ స్వస్థతలు చేయండ్రా అనలేదు యేసుక్రీస్తు. సువార్త చేయమన్నారు. తద్వారా స్వస్థతలు, సూచకక్రియలు వెంబడిస్తాయన్నారు. సువార్త చేయుటంటే 'క్రైస్తవులకు' చెప్పుటేకారాదు. క్రైస్తవేతరులకు యేసుక్రీస్తుని ప్రకటించుటే సువార్త. మరి ఈ బోధకులు ఏనాడైనా సువార్త చేస్తున్నారాయన్నది ప్రశ్నే! చేస్తేనే క్రీస్తుకి శిష్యులు. లేకుంటే సాతాను సంబంధీకులేనన్నది 'సత్య'దూరంగాదు. స్వస్థతావరాలు గలవారమని చెప్పుకునే వారెందరో రోగాలతో మునుపు పోయారన్నది నిజం. అందుక్కారణం – వైద్యుడా, నిన్ను నీవే స్వస్థపరచుకో మంటూ యేసు పలికిన మాటే! అట్టి రోగాల బారినపడి స్వస్థతావరం ఉందన్నవారు చనిపోతే ఇతరుల దృష్టిలో చులకనైపోమా అని ప్రశ్నిస్తున్నారు లేఖన భావమెరిగినవారు. లేఖన భావమెరిగి బోధించే వారి హితవు వినుట అట్టివారందరికీ శ్రేయస్కరం. ('క్రైస్తవనాడు'ల్లో సంచలనాత్మక విశ్లేషణలు పాఠకులు ఇప్పటికెన్నో చదివారు. ఇకముందూ మరెన్నో చదవగలరు. లేఖనమే మనకు ప్రామాణికం.)

ఆంధ్రప్రదేశ్ NORTH EAST WEST SOUTH తెలంగాణ

## భలే బడ్జెట్లు!



ప్రధాని మోదీ నాయకత్వంలో.. దేశం పురోభివృద్ధిలోకి దూసుకెళ్తుందనటానికి నిదర్శనంగా.. రైల్వే, ఆర్థిక బడ్జెట్‌లున్నాయంటున్నారు విజ్ఞులు. ఎప్పటికీ అమలు చేయని అనవసర వాగ్దానాలు, సంక్షేమ పథకాలకు మోదీ ప్రభుత్వం చెల్లుచీటి పలికింది. ఆంధ్రప్రదేశ్‌కు అన్యాయం జరిగిందంటున్న విమర్శలెక్కువగానే ఉన్నాయి. వేరే రకంగా అందుకుంటామన్న భరోసా కేంద్రం తరపున విన్పడుతుంది. రాష్ట్రం కేంద్రంతో సఖ్యతగా ఉంటేనే మేలంటున్నారు విశ్లేషకులు. ఇంకా నాలుగేండ్ల కాలముంది. సఖ్యతగా మెలగి సాధించుకోవచ్చని, ప్రభుత్వం తప్పక సహకరిస్తుందన్నది రాష్ట్ర బిజెపి వారి వాదన. జరుగుతున్న పరిణామాలను బట్టి ముఖ్యమంత్రి చంద్రబాబు పార్టీనాయకుల్ని ఎలా బుజ్జగిస్తారో, మరే విధంగా ముందుకు పోతారో వేచి చూడాల్సిందే.

## ప్రభుత్వ సొమ్ముకై కమిటీ?



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం గతేడాది 'హుద్ హుద్' తుఫాను సందర్భంగా చర్చిలకు జరిగిన నష్టాన్ని బట్టి సాయమందిస్తామంది. విశాఖలో జరిగిన సన్మాన సభలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చేసిన వాగ్దానమది. అందుకు సంబంధించిన సొమ్మును సక్రమంగా వినియోగించాలన్న దాని గురించి మరియు సమాధులకోసం ప్రభుత్వమివ్వనున్న స్థల వినియోగం కోసం, విశాఖ క్రైస్తవనాయకులు రెండు మూడు సార్లు కూడుకున్నారు. చర్చోపర్చలు జరిగాయి. ఈ వార్త రాసేటప్పటికేం తేలలేదు. 'విశాఖ సెంట్రల్ కమిటీ' ద్వారా కార్యక్రమాలు జరగాలని కొందరు, క్రొత్త కమిటీ వేసి జరపాలని మరి కొందరు తమ అభిప్రాయాలను వెల్లడించారు. ఏదీ తేలలేనట్లే తెలుస్తోంది. తదుపరి జరిగే మీటింగులోనైనా ఏ సంగతీ తేలుస్తారా లేక తమ తమ ఆధిక్యతలకై దాన్ని నానబెట్టేస్తారా అని ఈ సంగతి విన్నవారు చర్చించుకుంటున్నారు. ఏం జరగనుందో వేచి చూడాల్సిందే.

## బిషప్ కె.జాన్‌పీటర్ కిడ్నాప్... విడుదల!


బిషప్ కె.జాన్‌పీటర్


ఆనంద్

(ఫైల్ ఫోటోలు)

విశాఖ క్రైస్తవుల్లో అనేకులకు బిషప్ కె.జాన్‌పీటర్ తెలియనివారు కారు. ఈమధ్య ఆయన కిడ్నాప్ వార్త విశాఖ క్రైస్తవుల్లో చర్చలకు తెరతీసింది. కిడ్నాప్ చేసిన వ్యక్తి ఆనంద్(ఎన్ఆర్ఐ) అని, ఆయనపై అనుమానం వ్యక్తంచేస్తూ బిషప్ కె.జాన్ పీటర్ కుటుంబీకులు కంప్లైంట్ చేసారని వింటున్నాం. ఈ విషయంలో ఆనంద్(ఎన్ఆర్ఐ) రిమాండ్‌కు వెళ్లొచ్చినట్లూ తెలుస్తోంది. స్నేహితులమని చెప్పుకునే ఈ ఇరువురి మధ్య డబ్బుకు సంబంధించిన లావాదేవీల్లో తేడాలే ఇందుకు కారణమా? కిడ్నాప్‌లోగల నిజానిజాలు బైటపడక తప్పదన్నది క్రైస్తవుల ఆశాభావం.








**ఉప్పు వేయబడిన జీవితము** – బిషప్ ఎం.ఎ.పాల్ (విశాఖ) 4

**సమస్తమూ మనకోసమే** పి.ఇమ్మానుయేలు (విశాఖ) 6

**లెంట్...?** పాస్టర్ బాబ్ లూక్ గండి (తాడేపల్లిగూడెం) 5

**అపవిత్రత** – డా.జాయ్ చెరియన్ (హైద్రాబాద్) 7


సహోదరులు ఐక్యత కలిగి నివసించుట ఎంత మేలు ఎంత మనోహరము ★




(మొదటి పేజీ తరువాయి) యేసు అను మాటకు అర్థం రక్షకుడని బైబిలునందు చూస్తాం. దాని వివరణ కూడా అక్కడే గలదు. అదేదనగా...

**తన ప్రజలను వారి పాపములనుండి ఆయనే రక్షించును గనుక ఆయనకు యేసు (రక్షకుడని) అను పేరు పెట్టుదువనెను. ★**

పరిశుద్ధాత్మ వలన గర్భవతియైన కన్యమరియకు ఆ పేరును గూర్చి దేవదూతచే చెప్పబడినట్లును, అందువలన ఆమె తనకు జన్మించిన శిశువుకు యేసు అను పేరు పెట్టినట్లును మనం బైబిలునందు చూస్తాం. యేసు అనగా రక్షకుడని, తనవారిని వారి **'పాపాలనుండి'** రక్షించేవాడని తెలుసుకున్నాం. యేసు పాపాలనుండి మాత్రమే రక్షించువారా! లేక అన్ని విధాలా మానవులను రక్షింప సమర్థులా అని లేఖనాలను (బైబిలును) పరిశోధిస్తే ఆయన అన్నివిధాలా రక్షింప సమర్థులేయని సుళువుగానే గ్రహించగలరు సుమా!

**దేవోక్తులు యూదుల పరము చేయబడెనని... ★**

బైబిలునందు కనబడ్తుంది. సువార్తలో ఒక చోట యేసుక్రీస్తు ఒక పాపిని క్షమిస్తే ఆనాటి పండితులు, శాస్త్రులు ఆయనను ఖండిస్తూ... పాపాలను తీసివేయు అధికారం దేవునికి మాత్రమే ఉందని ఆయనతోచెప్తూ నీవలా అనుటవల్ల నిన్ను నీవే దేవునితో సమానునిగా చేసుకొని దేవదూషణ చేయుచున్నావని ఆయనను తప్పుపట్టుటకు యత్నం చేసినట్లును లేఖనాలు కనబరుస్తున్నాయి. వారి మాటల్లోను ఒక సత్యం మనల్ని కూడా ఒప్పింపజేస్తుంది. అదేదనగా పాపాల్ని క్షమించుటకు అధికారం ఒక దేవునికి మాత్రమే ఉందన్నది. తనను విభేదించిన శాస్త్రులను ప్రభువేమన్నారో చూద్దాం...

**అయినను పాపములు క్షమించుటకు భూమిమీద మనుష్యకుమారునికి (యేసు అలా పిలవబడ్డారు) అధికారం కలదని మీరు తెలుసుకొనవలెను. ★**

లేఖనాలను కలిగియున్న శాస్త్రులును పరిసయ్యులును వాటినే సరిగా పరిశోధించక పోవుటవలననే వారు అందున్న క్రీస్తును ఎరుగని వారుగా వున్నారని ఆనాడే యేసుక్రీస్తు వారితో పలికినట్లు బైబిల్‌లో వ్రాయబడినది. వారు ఆయనను ఆచార ప్రకారం రాళ్ళతో కొట్టుదమని చెప్పినప్పుడు ఆయన వారిని ఇలా ప్రశ్నించారు...

**నేను దేవుని కుమారుడనని చెప్పినందుకు, తండ్రి (దేవుడు) ప్రతిష్టచేసి యీ లోకములోకి పంపినవానితో – నీవు దేవదూషణ చేయుచున్నావని చెప్పుదురా?... ★**

ప్రియులారా! అంత ఖచ్చితంగా ఆయన ఆనాడే తనను విభేదించు వారిని ప్రశ్నించినట్లు మరనేక వచనాలు బైబిల్‌లో చూస్తాము. ఆనాటి నుండి నేటి వరకు చరిత్రలో సంచలనాలకు మారు పేరే మన ప్రభువైన యేసుక్రీస్తుని తెలియనిదెవ్వరికి? ఆలోచించాలి! యేసు క్రీస్తుని 'రక్షకుడు' అని వర్ణించుటకు గల కారణలెన్నో ఉన్నను కొన్నిటిని టూకిగా తెలుసుకుందాం! మనం ఎవర్నైనా రక్షకుడు అని నమ్మాలంటే కనీసం ఈ క్రింది అర్హతలు ఉండాలో లేదో మీరూ ఆలోచించండి!

(1) బలవంతుడై వుండాలి (2) నిత్యము జీవించువాడై వుండాలి (3) తండ్రి, తల్లి ఇరువురి లక్షణాలు సంపూర్ణంగా కలిగి వుండాలి (4) ఆరోగ్య ప్రధాతై వుండాలి (5) మన మనసెరిగినవాడై వుండాలి (6) అందరిని సమదృష్టితో చూచేవాడైవుండాలి (7) అంతటా అన్నిటా వుండువాడై ఆశ్చర్యకారకుడవాలి (8) ఆలోచనలకే కర్త ఆయనై వుండాలి (9) సమాధానమివ్వగలవాడై వుండాలి.

మన ప్రభువైన యేసుక్రీస్తు తన బ్రతుకుకాలంలోను సువార్త ప్రకటించు దినాల్లోను పై లక్షణాలన్నియు సంపూర్ణంగా అగుపర్చినట్లు బైబిల్లో స్పష్టంగా చదువగలం. పైన చెప్పబడిన ప్రతీ విషయంలోను మన ప్రభువైన యేసుక్రీస్తు సంపూర్ణత అగుపరచినట్లు బైబిల్లో ప్రస్ఫుటంగా చూస్తాం. లోకంలో ఎందరున్ననూ అందు ప్రభువైన యేసుక్రీస్తుకున్న స్థానం ప్రత్యేకమైనదని మనకు తెలుసు. దైవత్వం యొక్క సర్వపరిపూర్ణతను మానవత్వంలో చూపిన మహామనీషి ఆయన. ఆయనపై ఎవరెన్ని విమర్శలు చేసినను అవన్నియును దూది పింజల్లా ఎగిరిపోవుట మనం చూస్తూనే ఉన్నాం, ఇకముందూ చూస్తూనే ఉంటాం. ఆయన పై వచ్చినన్ని విమర్శలు వేరెవ్వరిపైనా రాలేదని మనకు తెలుసు. ఆయన అత్యున్నతంగా జీవించుటవలననే గదా అవన్నియు నిలువలేక పోయాయి. అందువల్ల నాటి నుండి నేటివరకు ప్రపంచవ్యాప్తంగా అనేక మంది యేసుక్రీస్తుని స్వరక్షకునిగా నమ్ముకున్నారు. ఈ యుగాంతం వరకు నమ్ముతూనే ఉంటారు. తాము నమ్మిన ఆయనను అనేకులకు ప్రకటిస్తూనే ఉంటారు. అది క్రీస్తు శిష్యులుగా వారి ధర్మం. అది వారికి ఆయనచే అప్పగించబడిన పని. ఆ పనిని సక్రమంగా చేయువారిని **'దేవుని జతపనివారని'** బైబిలంటుంది. అట్టి దేవుని జతపనివారలుగా ఉన్న అనేక మందిలో మేము ఒకరమైనందుకు మన ప్రభువైన యేసుక్రీస్తు నామమున దేవునికి కృతజ్ఞతాస్తుతులు చెల్లిస్తున్నాం. ఆ పనిలో పాఠకులైన మిమ్మల్ని కూడా సహదాసులుగానే మేము భావిస్తున్నాం. దేవుని జ్ఞానాన్ని సంపూర్ణంగా ఎరుగుతున్న కొలది లోకానికి మన ప్రభువైన యేసుక్రీస్తు రక్షకుడని సులువుగా బోధించగలం. దేవుని సేవ చేయునప్పుడు ఎన్నో విమర్శలు, తర్కవితర్కాలు ఎదురవవచ్చు. వాటికి వెరవక దేవునికి మహిమ తెచ్చే విధంగా **'మన బ్రతుకుతో'** బదులిస్తూ జీవించాల్సిన అవసరత క్రైస్తవులందరికి ఉంది. కాబట్టి సేవకులన్న ప్రతి వారు స్వపరీక్ష చేసుకుంటూనే దేవుని సేవలో ముందుకు సాగాలి. ఒకవేళ ఏవైనా లోటుపాట్లుంటే దేవుని ఎదుట క్షమించమంటూ ప్రార్థించి సరిచేసుకోవాలి. అందుకు తగిన జ్ఞానాన్ని, ఆలోచనలను దేవుడు తన్ను అడుగువారందరికి దయచేస్తూనే ఉంటారన్న బైబిలు మాటను బట్టి 'దేవునికి స్తోత్రము'. – ఆమెన్

**క్రైస్తవనాడు పేపర్లో పతాక శీర్షికలుగా తొలినాళ్లనుంచి తండ్రియైన దేవుని, ప్రభువైన యేసుని అనేక పేర్లతో మహిమపరుస్తున్నప్పుడు మనలో కొందరిలా ఇతరుల గ్రంథాల, విశ్వాసాల జోళికి వెళ్లడంలేదు. తద్వారా అనవసర వివాదాలకు దూరంగా ఉంటున్నాం. ఇది సువార్త ప్రకటనలో 'క్రైస్తవనాడు' తొలినాళ్లనుంచీ చూపుతున్న మాదిరి. ఆ విధంగా అనేకులకు సువార్త ప్రకటిస్తున్నాం. ఇందుకు భిన్నంగా చాలామంది ఇతరుల గ్రంథాలు, విశ్వాసుల జోలికెళ్తూ వివాదాలకు కారణమౌతున్నారన్నది వింటున్నాం. ఇది లేఖన వ్యతిరేకమన్నది బైబిల్లో పట్టున్నవారిమాట. లోపల పేజీల్లో బైబిలుకు సంబంధించిన అనేక వివరణలు ఇస్తూ విశ్వాసులను కాపర్లను బలపరుస్తున్నాం. ఇది క్రైస్తవనాడు ఒరవడి. అందెట్టి సందేహాలు, ప్రశ్నలున్నా కార్యాలయానికి ఉత్తరం వ్రాయండి. మీరు వ్రాసిందాన్నిబట్టి మరింత వివరణ తదుపరి పేపర్లలో ఇస్తాం. -ఎడిటర్**

బిషప్ ఎం.మోహనరావు ఆధ్వర్యంలో...

# 'యేసు పునరుత్థాన ర్యాలీ'



మార్చి 3, విశాఖపట్నం : 'క్రైస్ట్ కేర్ ఎన్ క్యూర్ మినిస్ట్రీస్' డైరెక్టర్ బిషప్ ఎం.మోహనరావు గతేడాది చేసినట్లే ఈ యేడాది ఈస్టరు దినాన ఉదయం 5గం॥ నుంచి 'యేసు పునరుత్థాన ర్యాలీ'ని నిర్వహిస్తామని 'క్రైస్తవనాడు'కు తెలిపారు. ఆసక్తికలవారు ఈస్టరునాడు ఉదయాన్నే 'షిప్‌యార్డు జంక్షన్'కు చేరుకోవాలని పిలుపునిచ్చారు. అక్కడ్నుంచి 'గాజువాక' వరకు ర్యాలీ జరుగుతుందన్నారు. గతేడాది జరిగింది 'క్రైస్తవనాడు' పాఠకులకు తెలిసిందే!

# వెలుగుతోంది ధనం – కనుమరుగవుతోంది జీవనం




**మట్టా ప్రభాత్‌కుమార్**
**అధ్యక్షులు : క్రైస్తవ సాహిత్య అకాడమి, విజయవాడ.**
**ఫోన్ : 9347843718**

రాజధాని నిర్మాణంపై రైతులు రగడ చేస్తుంటే
పంటపొలాలు పాడైపోతాయని ప్రజలుగగ్గోలు చేస్తుంటే
బడాబాబు భూములపై బేరసారాలు సాగిస్తుంటే
రాజకీయ నాయకులు అందినంత దా(దో)చుకుంటుంటే
వెర్రిబాగులోళ్ళవలె విపక్షాలు వేగిరపడకుండా
తాజ్‌మహల్ నిర్మాణంలో రాళ్ళెత్తిన కూలీలను మరిచినట్లు
రైతుకూలీలను రాజకీయ నాయకులు మార్చిపోతున్నారు.
భారత్ వెలుగుతోంది కాని, రైతు కూలీల బ్రతుకులు కరిగిపోతున్నాయి.
ఒకరు కమాన్ ఇండియా అంటారు.
మరొకరు భారత్ వెలిగిపోతోందంటారు.
ఇంకొకరు నల్లధనం వెలికితీస్తామంటారు.
అరువది వసంతాలు దాటిన అంధకారంలో అభాగ్యులు.
అడుగున బడుగులు ధరలు ఆకాశాన
వెలుగులేని గ్రామాలు చీకట్లో బడుగుల జీవితాలు వెలుగు నింపుదాం
భారత్‌ను అగ్రగామిగ నిలుపుదాం.
దరిద్రాన్ని ధరిచేయనీయని దార్శనికుడుకావాలి
చీపుర్ల చిద్విలాసాలాపి.

విజయవాడ

# స్పందన ప్రేయర్ హాలులో సేవకుల సదస్సు



రెవ.రత్నం ఫ్రాన్సిస్ :

గుణదలలోగల స్పందన ప్రేయర్ హాలులో సంఘకాపరి, విజయవాడ పాస్టర్స్ ఫెలోషిప్ ప్రెసిడెంట్ డా.దండల దేవసహాయం సారధ్యంలో ఫిబ్రవరి 11,12 తేదీల్లో ఉ॥10గం. నుండి సా॥4గం. వరకు జరిగిన 'పాస్టర్స్ కాన్ఫరెన్స్'లో ఆస్ట్రేలియా నుండి విచ్చేసిన దైవజనులు తిమోతిరాబ్నెట్, రేమండ్‌సెంటన్నిలు రెండు రోజుల సదస్సులో వాక్యమందించారు. డా.దండల దేవసహాయంతోబాటు, టి.యేసుదాసు తెలుగులో తర్జుమా చేసారు. పాల్గొన్నవారిలో పాస్టర్ మోగులూరి ఎలీషా, రత్నం ఫ్రాన్సిస్, జీవన్‌బాబు, బిషప్ స్పర్జన్‌రాజు, బిషప్ గంజిబాబు, బిషప్ రక్షణానందం, బిషప్ జాన్ విక్టర్, పి.డి.ప్రకాశరావు, జంపా దానియేలు, బేతపూడి రవికాంత్ తదితరులు దాదాపు 120మంది సేవకులు హాజరయ్యారు. రెండు రోజుల సదస్సు అనంతరం సేవకులకు ఇన్సులేటెడ్ ఫ్లాస్కులు బహుకరించారు. టీ, స్నాక్, భోజనాలు ఏర్పాట్లు చేసారు.

**STATEMENT ABOUT OWNERSHIP AND OTHER PARTICULARS ABOUT 'CHRISTAVANAADU' FORTNIGHTLY TELUGU NEWS PAPER**

**FORM - IV (See Rule 8)**

Place of Publication : Visakhapatnam
Periodicity of its Publication : Fortnightly
Printer's Name : Y. Kanaka Raju
Nationality : Indian
Address : 18-441/5, Laxmi Swathi Residency, 204, Santha Palem, China Gadili, Old dairy farm (Po), Visakhapatnam - 530 040.
Publisher's Name : Y. Kanaka Raju
Nationality : Indian
Address : 18-441/5, Laxmi Swathi Residency, 204, Santha Palem, China Gadili, Old dairy farm (Po), Visakhapatnam - 530 040.

Editors' Name : Y. Kanaka Raju
Nationality : Indian
Address : 18-441/5, Laxmi Swathi Residency, 204, Santha Palem, China Gadili, Old dairy farm (Po), Visakhapatnam - 530 040.

I, **Y. Kanaka Raju,** hereby declare that the particulars given above are true to the best of my knowledge and belief.

**March 2015**

Sd/- **Y. kanaka Raju**

# యెరుషలేము యాత్ర ముసుగులో దోపిడి!

- యెరుషలేము యాత్ర క్రైస్తవులకు తప్పనిసరా!
- అక్కడి ఒలీవనూనె సర్వరోగనివారిణి?
- అక్కడి మట్టి శవపేటికలో వేస్తే పరలోకానికి వెళ్తారు? ఇలా అనేక రకాలుగా క్రైస్తవులను యెరూషలేము యాత్ర పేరట గలిబిలి చేస్తున్నారు. అమాయకులైన విశ్వాసులు, వాక్యం ఏం చెబుతుందో గ్రహింపనివారు వారి మాయలోపడి'పోతున్నారు'. లక్షలకు లక్షలు ఖర్చు చేస్తున్నారు. తద్వారా ఆ యా యాత్రల నిర్వాహకుల్ని ధనవంతుల్ని చేస్తున్నారు. విశ్వాసుల్ని రకరకాలుగా బురిడీ కొట్టిస్తూ యెరూషలేముకు తీసుకెళ్లేందుకు క్రైస్తవ టివి చానళ్ల వారితో వాక్యం బోధించే వారు పోటీపడుట కడు విడ్డూరం.

ఏ దేశాన్నైనా, ప్రాంతాన్నైనా చూసేందుకు వెళ్లుట వారి వారి స్తోమతను బట్టి, ఇష్టాఇష్టాలపై ఆధారపడి ఉంటుంది. దాన్నెవరు తప్పుపట్టరు.. పట్టలేరు. కాని, యెరూషలేమును దర్శించకపోవుట నేరం అన్నట్లు విశ్వాసుల్ని భ్రమపరుచుట ఘోరం. యెరూషలేమును దర్శించినా, అక్కడి నూనె వాడినా, మట్టి వాడినా క్రైస్తవులకు ఏ మేలూ జరగదు. అందరికీ మేలు చేసేది వాక్యమే. ఆ వాక్యం గ్రహించేందుకు, దాన్ని బట్టి జీవించేందుకు చేసే ప్రార్థన సహకరిస్తుంది. ఇవి చేయక మరేం చేసినా పరలోకం ఏలాగూ దక్కదు. నరలోకంలో మాత్రం తుదకు అనేక కష్టనష్టాలు ఎదుర్కొనుట ఖాయం. అందు క్కారణం.. వాక్యాన్ని గ్రహించక ఆచరించక యెరూషలేము యాత్ర, అక్కడి నూనె, మట్టిపై ఆధారపడే 'మూఢ విశ్వాసమే'. జాగ్రత్త సుమా!

**❖ యెరుషలేము యాత్ర క్రైస్తవులకు తప్పనిసరా!**
**❖ అక్కడి ఒలీవనూనె సర్వరోగనివారిణి?**
**❖ అక్కడి మట్టి శవపేటికలో వేస్తే పరలోకానికి వెళ్తారు?**

తదుపరి పేపర్లలో వారి ఫోటోలతో సహా వారు చెబుతున్న మాటల్లోగల తంత్రాన్ని పాఠకులకు బయల్పరుస్తాం. ఆ యా విషయాల్లో దైవోద్దేశాల్ని బైబిల్లోగల వాక్యముల ద్వారా మరింత వివరిస్తాం. చదివి బలపడి అనేకులను బలపర్చాలని కోరుతున్నాం.

**– బ్రదర్ వైకెయార్**

క్రైస్తవనాడు
ఆధ్యాత్మిక, సామాజిక వార్తా పక్షపత్రిక



# క్రైస్తవ ముసుగులో ముష్టోళ్లు, మోసగాళ్లు!

లోకంలో వ్యక్తులెవరైనా ఏ పనీ చేయలేనప్పుడు, అయిన వాళ్లందరూ విడిచినప్పుడు గత్యంతరం లేక ముష్టెత్తు కుంటారని వింటుంటాం. ఎందర్నో చూస్తుంటాం. నమ్మిన వాళ్లని నట్టేటముంచే మోసగాళ్లని గురించీ వింటుంటాం. లోకం నానా రకాలుగా చెడిపోయింది కాబట్టే ఇవన్నీ జరుగుతున్నాయని సరిపెట్టుకుంటున్నాం. 'దేవుడు - భక్తి' అంటూ బయ ల్దేరిన వారెందరో ఆ పేరుతో ముష్టెత్తు కోవడం, మోసాలు చేయడం క్షమార్హం కాదు. చట్టం అలాంటోళ్లందరినీ శిక్షించాలని భక్తులే నేడు కోరుట ఎంతైనా అభినందనీయం. యేసుగాని, ఆయన శిష్యులుగాని చెప్పని, చేయనివాటిని నేడు ఆయనవారమంటూ ఎందరో చెబుతూ చేయుట కడుశోచనీయం. అనాథ పిల్లలను చదివిస్తామంటూ ఆర్ఫనేజ్ హోంలను నిర్వహిస్తూ విదేశీయుల మంచితనాన్ని డబ్బు చేసుకొంటున్న వారందరూ ముష్టోళ్లే! ఆ పిల్లల పేరుతో దొంగలెక్కలు, ఫోటోలు, వీడియోలు చూపుతూ సంపాదిస్తున్నారు. ఆ సొమ్మును ఇక్కడ స్థలాలు, పొలాలు, వాహనాలు కొనడానికి వినియోగిస్తుంటారు. వాటిని కాపాడు కోవడానికి రాజకీయనాయకుల పంచన చేరుతుంటారు.. వారికి హోటళ్లలో సన్మానాలు చేస్తూ తమ పబ్బం గడుపుకుంటారనుట నిజం. మరో రకమైన మోసగాళ్లైతే డాక్టర్ల అవతారాలెత్తి స్వస్థతనిస్తాయంటూ 'కొబ్బరి నూనె డబ్బాలు', 'చేతి రుమాళ్లు, 'ప్రార్థన చేసుకునే చాపలు', 'యెరూషలేము వస్తువులు' అంటూ యేసు శిష్యులకే తెలియని రకరకాల మోసకరమైన వ్యాపారాలు చేస్తూ, స్కీముల పేరట అమాయక విశ్వాసుల్ని దోచేస్తున్నారని అంటున్నారు బైబిల్లో పట్టున్నవారు. ఇలాంటోళ్లందరి భరతం మోఢీ ప్రభుత్వం పట్టాలనీ వారు కోరుతున్నారు. పడుతుందన్న నమ్మకాన్ని క్రైస్తవులనేకులు కలిగున్నారు.

ఇలాంటి విషయాల్లో రెండు తెలుగు రాష్ట్ర ప్రభుత్వాల వైఖరేంటో వేచి చూడాల్సిందే!



"ప్రభువు వాక్యము శీఘ్రముగా వ్యాపించి మహిమ పరచబడు నిమిత్తము..... మా కొరకు ప్రార్థించుడి" ★

సం॥ చందా 200. చందాదారులకు పెళ్లి, పుట్టినరోజు, స్మారక ప్రకటనలు **ఉచితం!**

చందాదారులకు మాత్రమే రెగ్యులర్‌గా పంపబడుతుంది. పత్రిక అందని చందాదారులు ఉత్తరాల ద్వారా మాత్రమే ఆ సంగతి మాకు తెలియజేయాలి. లేకుంటే మేం బాధ్యత వహించలేం. చందాలు, ప్రకటనలకు సంబంధించిన సొమ్ముకు తగు రసీదు వెంటనే తీసుకొని 9346960601 / 8885362270 నంబర్లకు ఫోన్ చేయండి.

మీ రచనలు, వ్యాసాలు, ప్రసంగాలు, కవితలు, పద్యాలు, ఏవైనా సరే మేము ప్రచురించాలంటే భారతదేశ సార్వభౌమ త్వానికి, భారత రాజ్యాంగానికి భిన్నంగా ఉండరాదు. లోకోక్తులు, టిప్స్, జనరల్ స్టడీ బిట్స్ సేకరణలు, అలాగే మునుపటి సంచికల్లో గల కొన్ని శీర్షికలు అనేక మంది పాఠకుల కోరికపై మరలా వీలును బట్టి ఇస్తున్నాం. అందువల్ల కొన్ని రిపీట్ అవుతున్నాయి. ముందు జరిగినదే ఇప్పుడును జరుగును; జరుగవోవునది పూర్వమందు జరిగినదే; జరిగిపోయినదానిని దేవుడు మరలా రప్పించును. ★

'క్రైస్తవనాడు'లో ప్రచురించబడే ఇతరుల రచనలు ఆయా రచయిత / రచయిత్రిల వ్యక్తిగత అభిప్రాయాలు మాత్రమే, పత్రిక పాలసీకి ఎటువంటి సంబంధం లేదు. అడ్వర్టైజ్ మెంట్స్‌పై స్పందించే ముందు క్షుణ్ణంగా విచారించుకోండి. ఈ పత్రికకు ఏ విధమైన సంబంధంలేదు.

Online A/C : CHRISTAVANAADU, Current A/C : 13 96 111 00 00 00 52
Andhra Bank, Adarsha Nagar Branch, Visakhapatnam - 530 040
IFSC Code : ANDB1111396

ఎడిటర్ కుటుంబీకులు వ్రాస్తున్న వివరణలన్నీ అప్పటికి తగినంతమాత్రమే. సంచలనాత్మక విషయాలు, త్వరలో అని ప్రకటించినవి వీలును బట్టి ప్రచురిస్తాం. కాబట్టి రాబోవు సంచికలను మిస్ కాకండి.

వివేకియైనవాడు తన విద్యను దాచి పెట్టును' అన్న బైబిలు వాక్యాన్ని బట్టి వై.కె.రాజు, రవిరాజుల రచనల్లోగల వాక్యాలకు ★ గుర్తు ఇవ్వడమైంది.

'క్రైస్తవనాడు' విస్తరించేందుకు చందాలు పంపి సహకరించండి. మీ అనుదిన కుటుంబ ప్రార్థనల్లో గుర్తుచేసుకొండి. మీ స్నేహితులకు పరిచయం చేసి ప్రోత్సహించండి. మీ పరిచర్యా వివరాలు తెలిపి ప్రచురింపజేసుకోండి.

# దేవుని జ్ఞానం - మానవ విజ్ఞానం

బైబిల్ / దేవుని మాట × సైన్స్ / శాస్త్రజ్ఞుల మాట

బ్రదర్ వై.లీలా రవిరాజు



మనుష్యులను భూమి మీద దేవుడు చేసి, స్వాతంత్ర్యమిచ్చి వారు చేసిన కార్యాలను బట్టి దేవునికొచ్చే ఘనతను చూచి ఆనందించాలని దేవుడు కోరుకున్నారే గాని, వారి వల్ల వచ్చే చెడ్డ పేరును మాత్రం దేవుడు కోరుకోవడం లేదు. దేవుడే కాదు, భూమి మీద ఏ తండ్రీ తన కుమారుని వలన మంచిపేరే గాని చెడ్డపేరు వచ్చుట సహింపడు. దేవునికి సృష్టి ప్రారంభం నుండి మంచిపేరు కంటే చెడ్డపేరు వస్తూనే ఉంది. తుదకది దేవుడు సంతాపపడేందుకూ దారి తీసింది. ఇక మనుష్యులు మారరని దేవుడు మనుష్యులను చేసినందుకు హృదయములో నొచ్చుకొని భూమితోబాటు అప్పటి వరకు ఉన్న ప్రతీదాన్ని నాశనం చేయాలని అనుకున్నారు. **తాను భూమి మీద నరులను చేసినందుకు యెహోవా సంతాపము నొంది తన హృదయములో నొచ్చుకొనెను. ★**

అప్పటికాలంలో వారిని వెంటనే నాశనం చేయలేదు. నోవాహు అనే భక్తునికి ఓడ సిద్ధపరచమని దాని పరిమాణం దానికి కావలసిన వస్తువులను కూడా చెప్పి రక్షణ సువార్త ప్రకటింపజేశారు. దేవుడు అక్కడ కూడా మనుష్యులమీద తనకున్న ప్రేమను బట్టి ఒకరైనా మారకపోతారాయని సువార్తను ప్రకటింపజేసారు. **దేవుని దీర్ఘశాంతము ఇంక కనిపెట్టుచుండినప్పుడు పూర్వము నోవాహు దినములలో ఓడ సిద్ధపరచబడుచుండగా, అవిధేయులైన వారి యొద్దకు, అనగా చెరలో ఉన్న ఆత్మల యొద్దకు, ఆయన ఆత్మరూపిగానే వెళ్ళి వారికి ప్రకటించెను. ★**

వారు మారుతారని దేవుడు ప్రకటింపజేస్తే వారు మారుటకు బదులు, హేళన చేయుట మొదలు పెట్టారు. కాని, దేవుడిచ్చిన గడువు (ఓడకట్టిన దినాలు) పూర్తి అయిపోయినా ఒక్కరు కూడా మారకపోవటంతో దేవుడు జలప్రలళయాన్ని భూమిపైకి రప్పించగా, భూమి మీద ఉన్న ప్రతి దానిని ఆ జలప్రళయం తుడిచివేసింది. ఎనిమిది మందే ఆ జలప్రళయంలో నుండి రక్షింపబడ్డారు. **ఆ ఓడలో కొందరు, అనగా ఎనిమిది మంది నీటి ద్వారా రక్షణ పొందిరి. ★**

ఆ ఎనిమిది మందీ నోవాహు కుటుంబీకులు. నోవాహు, ఆయనకు పుట్టిన ముగ్గురు కుమారులు (షేము, హాము, యాపెతు) ఆయన కోడళ్లు మరియు ఆయన భార్య. అంటే ఆ ఇంటి వారే తప్ప బయటివారెవరు మారలేదని అర్ధమవుచున్నది. అంత పెద్ద ఓడను ఆ కుటుంబం నిర్మించలేదని మనం గ్రహించగలం. ఎందుకంటే ఒక అంతస్తు ఇల్లు కట్టడానికే పది ఇరవై మంది అవసరపడతారు. మరి అంత పెద్ద ఓడ కట్టించిన నోవాహు ఇంకెంత మంది పనివారిని పెట్టి ఉంటాడు? ఒకసారి ఆలోచించండి! అంటే ఆయన దగ్గర పనిచేస్తున్న ఓడ కట్టిన వారు కూడా మారలేదు. దేవుడు అబ్రహాముతో సొదొమా - గొమొఱ్ఱ పట్టణాలను నాశనం చేస్తున్నానని చెప్పి, ఆ ఊరిలో కనీసం 10మంది నీతిమంతులు వున్నా, నాశనం చేయనన్నారు.

అలాగే దేవుడు నీనెవె పట్టణాన్ని నాశనం చేయబోతున్నానని ఆ ఊరి ప్రజలకు, రాజులకు చెప్పమని యోనాని పంపించారు. కాని, సొదొమా - గొమొఱ్ఱ పట్టణాలలో నీతిమంతులు దేవుడు చెప్పిన సంఖ్యకన్నా తక్కువగా ఉన్నట్లు మనం గ్రహించుకోవాలి. కాబట్టి ఆ ఊరిని దేవుడు నాశనం చేసారు. నీనెవె పట్టణంలో నీతిమంతులు లేకపోయినను, ఆ వార్త విని పశ్చాత్తాపం చెంది రాజుతో సహా గోనెపట్ట కట్టుకొని దేవునికి మొఱ్ఱపెట్టుకున్నారు కాబట్టే వారు రక్షింపబడ్డారు. అదేవిధంగా నోవాహు కాలంలో మనుషులు అలా చేసుంటే దేవుడు నాశనం చేయకపోవును. ఎందుకంటే మారితే ఇష్టపడే దేవుడాయన. నాశనం చేయాలని దేవుడు ఎప్పుడు కోరుకొనరు. ఎందుకంటే నాశనం చేస్తే తన పిల్లలు తనకు దూరమైపోతారు. నరకాగ్నికి చేరువవుతారు. అది ఆయనకు ఇష్టంలేనిది. అదే మారితే తన చెంతకు చేరుతారని దేవుని ఆశ. అందువలన ఆయన దీర్ఘశాంతంతో ఎదురుచూస్తున్నట్లు లేఖనాలు తెలియజేస్తున్నాయి. తన పోలికలో పుట్టిన పిల్లలు తిరిగి తన యొద్దకే చేరాలన్నది ఆయన ఆశ.

శిక్షణ పొందండి ! శిష్యులనుగా చేయండి!!

మరనాత వేద పాఠశాల - విశాఖ

మరనాత విశ్వాస సమాజపు పరిచర్య




'దైవసేవ-దేశసేవా తత్పరులైన యువతకు అద్భుత అవకాశం'

జన్మ, కర్మ పాప బంధితులు, బానిసలైన మానవాళికి యేసుక్రీస్తు యొక్క అవతారంలో విముక్తి లభ్యమైనది. ఈ గొప్ప సువార్తను ప్రజలు విశ్వసించి, పాప విమోచన, ఆత్మ రక్షణ పొందాలంటే ఈ శుభవార్తను తెలుగునాట చాటించే వారుండాలి. అందుకు సుశిక్షితులైన యువత కావాలి! లేవాలి!! అందుచేతనే వేదాంతికుడైన పౌలు 'ప్రజలు..వినని వానిని ఎట్లు విశ్వసించుదురు? ప్రకటించువాడు లేకుండ వారెట్లు విందురు?' అని వాపోయాడు.

ఇటువంటి దైవసేవ చేయాలనే ఆశ, దేవుడు పిలిచాడనే నిశ్చయత మరియు ఆయన పనిపట్ల సమర్పణ గలవారికి వాక్య, సేవా తర్ఫీదు నివ్వాలనే దర్శనంతో 'మరనాత వేద పాఠశాల' 25 సంవత్సరాల క్రితం దైవదాసులు శ్రీ గుళ్లపల్లి మోజెస్ చౌదరి గారిచే స్థాపించబడింది.

**నిర్వహించు కోర్సు :** 1) Diploma in Biblical Studies (D.B.S) రెండు సంవత్సరములు (4సెమిస్టర్లు)
2) Bachelor of Theology (B.Th) మూడు సంవత్సరములు (6సెమిస్టర్లు)

**అర్హతలు :-** రక్షణానుభవము, సేవార్థమైన దేవుని పిలుపు, సమర్పణ, 18సం॥ పైన వయస్సు గలవారు

వాక్యతర్ఫీదు పొందనాసక్తి గలవారు అప్లికేషన్ నిమిత్తము రూ. 50/- లు పంపి, పొంది, పూర్తిచేసి వెంటనే పంపించవలెను.

స్త్రీలకు ప్రత్యేక వసతి

**భోజనము, వసతి :** ఉచితం
**బోధనా భాష :** తెలుగు

ఏప్రియల్ 13 నుండి మే 23 వరకు 40 రోజులు ప్రత్యేక వేసవి తరగతులు నిర్వహించబడును.

**ప్రత్యేకతలు**
ఉన్నత విద్యార్హతలు, వాక్య పరిజ్ఞానము, స్వదేశి, విదేశీ సేవానుభవం కల్గిన అధ్యాపక బృందం, వ్యక్తిగతశ్రద్ధ, క్రమశిక్షణ, సిద్ధాంత, ఆచరణాత్మక సబ్జక్టుల సమన్వయము, కంప్యూటర్, ప్రాథమిక ఆంగ్ల భాష





వివరములకు :
రెవ. శిరిపురపు సైలస్ ప్రకాష్ M.Com., M.Div. (U.S.A),
డైరెక్టర్, మరనాత వేద పాఠశాల
50-43-9, పి & టి కొలనీ, సీతమ్మధార, విశాఖపట్నం-530013
సెల్ : 9848124651, 9949590555, 8897884111
maranathavisakha@gmail.com, maranathavizag@yahoo.com

క్రైస్తవనాడు డిటిపి, పేజ్‌మేకింగ్ & డిజైనింగ్ : జె.సి. డిజైన్స్ , మెదక్ & విశాఖ.

**ఎందుకు?! :**

'క్రైస్తవనాడు'లో హైందవ పండితులు, ఇతరులు, సినిమావాళ్లుచెప్పేవి మరియు రాజకీయాలను గురించి ప్రచురించుటెందుకన్నది 'మనలో' అనేకుల సందేహం! బైబిలు దేవుని గ్రంథమంటూ బోధిస్తూ ఇతరులను, సినిమావాళ్లను చులకనజేసి మాట్లాడే ప్రబుద్ధులెందరో 'మనలో' ఉన్నారు. క్రైస్తవేతరుల మాటలు, చేతలే అంతలా ఆలోచింపజేస్తుంటే.. జీవంగల దేవుని మాటలు మరెంతలా ఆలోచింపజేయాలి! 'మనలో' ఎందరి మాటలు, చేతలు లోకాన్ని ఆలోచింపజేసి ప్రభావితం చేయగలుగుతున్నాయోనన్నది తెలిపేందుకే 'క్రైస్తవనాడు'లో అవి ప్రచురిస్తున్నాం. ఇక రాజకీయాలను గురించి... ఆ యా కాలాల్లో జరిగిన సమకాలీన రాజకీయాలు. సంగతులను అనేకం బైబిల్లో దేవుడు వ్రాయించారు. 'నర'లోక సంగతులనే అవగాహన చేసుకోలేనివారు 'పర'లోక సంగతులను ఎలా గ్రహించగలరు? అందుకే 'నర'లోక రాజకీయ సంగతులు 'క్రైస్తవనాడు'లో చోటుచేసుకుంటున్నాయి. తొలి నుంచీ 'క్రైస్తవనాడు'ది అదే ఒరవడి. అందుకు బైబిలే మాకు మాదిరి. అందుకే 'క్రైస్తవనాడు'కు అంత ఘనత! అందుకు 'దేవునికి స్తోత్రము'.

**TELANGANA :** CHRISTAVANAADU
C/o A.Prem Kumar, 1-5-89/6,
CSI Mission Compound,
Sadasivpet, Medak Dist - 502 291
Call : 8885362270

**ANDHRA PRADESH :** CHRISTAVANAADU, 18-441/5
Laxmi Swathi Residency, 204, Santha Palem, China Gadili,
Old dairy farm (Po), Visakhapatnam - 530 040.
A.P., INDIA. Call : 9346960601 / 9490266640
christavanaadu@gmail.com & christavanaadu1@yahoo.co.in

# ఉప్పు వేయబడిన జీవితము


బిషప్ ఎం.ఎ.పాల్

యెరికో పట్టణపు వారు ఆ పట్టణపు నీళ్లు మంచివి కావని, భూమియు నిస్సారమైనదని ఎలీషాతో చెప్పగా - ఆయన క్రొత్త పాత్రలో ఉప్పువేసి నా యొద్దకు తీసుకొని రండని వారితో చెప్పెను. వారు దాని తీసుకొని రాగా అతడు ఆ నీటి ఊట యొద్దకు పోయి అందులో ఉప్పువేసి - యెహోవా సెలవిచ్చునదేమనగా **- ఆ నీటిని నేను బాగుచేసియున్నాను గనుక ఇక దీనివలన మరణము కలుగకపోవును, భూమియు నిస్సారముగా ఉండదు అనెను. కాబట్టి నేటివరకు ఆ నీరు మంచిదైయుండెను.** 2 రాజులు 2:19-22

యెరికో శపించబడిన పట్టణము. అది లోకం దృష్టిలో అందమైన పట్టణము. దాని ప్రాకారముల పునాదులు 30 అడుగులు లోతుగా వేయబడినవి. ఇశ్రాయేలీయులు **'దేవునిని స్తుతిస్తూ'** ఏడు దినములు ఆ పట్టణము చుట్టూ తిరిగినప్పుడు ఏ ఆయుధము ప్రయోగించకుండానే ప్రాకారములు కూలిపోయినవి: వారు ఆ పట్టణమును కాల్చివేసారు. **"స్తుతిలో అంత శక్తి ఉన్నది".** స్తుతించువారి యెదుట సాతానుడు, అతని అనుచరులు నిలువలేరు. దేవుని పిల్లలకు అవరోధముగా ఉన్న ఆ పట్టణము నిర్మూలమైపోయినది.

ఒక వ్యక్తి యొక్క ప్రవృత్తి అతని ఉన్నతిని నిర్ణయిస్తుంది (Attitude determines Altitude). దేవునిని స్తుతించుట ప్రవృత్తిగా గల వ్యక్తి హెచ్చింపబడతాడు. **"నన్ను ఘనపరచువానిని నేను ఘనపరుస్తాను"** (1 సమూయేలు 2:31). **"స్తుతియాగము అర్పించువాడు నన్ను మహిమ పరచుచున్నాడు గనుక నా రక్షణ అతనికి చూపించెదను"** (కీర్తనలు 50:23). స్తుతించువారు దేవుని కాపుదలను అనునిత్యము అనుభవిస్తారు. దావీదు **"నేను ఎల్లప్పుడు దేవునికి కృతజ్ఞతా స్తుతులు చెల్లించెదను"** అని (కీర్తనలు 53:6) చెప్పుచున్నాడు. "స్తుతించు' ప్రవృత్తి గొర్రెల కాపరియైన దావీదును, మహారాజు స్థాయికి హెచ్చించింది. ఇది స్తుతిలోని ఆశీర్వాదము.

ఎలీషా ఒక భూస్వామ్య కుటుంబానికి చెందిన యవ్వనుడు. దైవజనుడైన ఏలియా తనను వెంబండించమని చెప్పినపుడు అతడు హృదయపూర్వకంగా వెంబడించాడు. ఏలీయా కలిగియున్న దేవుని అభిషేకాన్ని తాను కలిగియుండాలని కోరుచున్నాడు. అందుకు గుర్తుగా ఏలీయా దుప్పటి తనమీద పడాలని ఆశపడ్డాడు. **"ఆశగల ప్రాణాన్ని తృప్తిపరిచే దేవుడు"** అగ్నిరథములలో ఏలీయా పరమునకు వెళ్ళు చున్నప్పుడు అతని దుప్పటి ఎలీషాపై పడినది. దేవుని ఆత్మ కార్యాలు ఏలీయా కంటే ఎలీషా సేవాజీవతంలో రెట్టింపు జరిగాయి. ఎలీషా దేనికొరకు ఆశపడ్డాడు? తన గురువైన ఏలీయా మీదనున్న దేవుని శక్తికొరకు; మరి మీరు దేనికొరకు అశపడుచున్నారు? ఈ లోక ఐశ్వర్యము పొందుటయే మీ హృదయాలోచనైతే అది ఎప్పుడైనా రెక్కలు ధరించి ఎగిరిపోవచ్చు. ఆత్మ ఫలములు ఫలించుట మీ వాంఛయైతే, అవి చివరివరకు మీలో ఫలించి, మీకు నిత్యజీవాన్ని అనుగ్రహిస్తాయి.

దైవజనుడైన ఎలీషాను యెరికో పట్టణపువారు — ఏలినవాడా! అని సంబోధిస్తున్నారు. ఇది దైవజనుని పట్ల వారికున్న గౌరవానికి సాదృశ్యం. ఈ దినాలలో సేవచేస్తున్న కొందరు దేవునికి బదులుగా మనుష్యులను ఘనపరుస్తూ సాగిపోవుట వలన **"సమాజములో గౌరవాన్ని"** కోల్పోతున్నారు. ప్రజలు ఎలీషాను గౌరవించుటకు కారణమేమి? అతడు మనుష్యల (రాజుల) ను సంతోషపెట్టుటకు ప్రయత్నించక, దేవునిని మాత్రమే ఘనపరిచినందువలన; తన జీవితాన్ని దేవునికి సజీవయాగముగా సమర్పించుకోవటం వలన; ఈ లోక మర్యాదను అనుసరింపకపోవుట వలననే. దేవునిని సంతోసపెట్టువారైతే మిమ్మును బట్టి దేవుడు ఆనందిస్తాడు; అన్యజనులు సయితం మిమ్మును గౌరవిస్తారు.

యెరికో పట్టణపు నీరు చెడిపోయి ఉన్నదని, భూమి నిస్సారమైనదని ప్రజలు ఎలీషాతో చెప్పారు. దీనివలన ప్రజలు ఎంతో వేదన చెందుతున్నారు. ఈ పట్టణము శపింపబడిన అనుభవాలలో కొనసాగుటకు గల కారణమేమి? **"సత్యమును, కనికరమును, దేవుని గూర్చిన జ్ఞానమును దేశమందు లేకపోవుట వలన దేశము ప్రలాపించుచున్నది; దాని పశువులును, ఆకాశ పక్షులును, కాపురస్తులందరును క్షీణించుచున్నారు"** (హెూషేయ 3:1-3). పాపము ఆ పట్టణపు అపవిత్రతకు హేతువైంది. అంతట ఎలీషా వారితో - ఒక క్రొత్తపాత్రను తెమ్మని చెప్పుటను గమనించగలము. 'క్రొత్తపాత్ర' శుద్ధీకరించబడిన హృదయమును తెలియజేస్తుంది. పాపపు స్వభావముతో నింపబడిన హృదయమును ప్రభువైన యేసుక్రీస్తు రక్తం మాత్రమే పవిత్రపరచగలదు.

ప్రభువైన యేసుక్రీస్తు - **"మీరు లోకమునకు ఉప్పయి ఉన్నారు"** (మత్తయి 5:13) అన్నారు. ఉప్పు వేయబడిన జీవితము ఎలా ఉంటుంది?

<u>ఉప్పు తన స్వీయ లక్షణాన్ని కోల్పోతుంది:</u>

**"ఎవడైనను క్రీస్తునందున్నయెడల వాడు నూతన సృష్టి; పాతవి గతించెను, ఇదిగో క్రొత్తవాయెను"** (2 కొరిథి 5:17). యేసు ప్రభువును రక్షకునిగా అంగీకరించిన వ్యక్తి దేవుని వాక్యముతో (ఉప్పుతో) నింపబడినప్పుడు అతడు క్రీస్తును ప్రతిబింబింపజేయగలడు; అప్పటివరకు అతనిలో ఉన్న అహంకారము, గర్వము, స్వార్థము, అసూయ, ద్వేషము మొ॥గు శరీరకార్యాలు నశించిపోతాయి. అతడు నూతన సృష్టిగా మారి సమాజములో ఇతరులకు తన జీవితం ద్వారా క్రీస్తును ప్రత్యక్షపరచగలడు. ఇంకనూ స్వచిత్తము ఒక వ్యక్తిలో క్రియ చేస్తూ ఉంటే అతడు ఉప్పువేయబడిన (క్రీస్తును కలిగిన) జీవితము కలిగినవాడు కాదు అని గ్రహించవచ్చు. దైవజనుడైన పౌలు దమస్కు మార్గములో క్రీస్తును ఎదుర్కొన్నప్పుడు అతనిలో ఉన్న గర్వము, అహంకారము, ప్రేమహీనత, ద్వేషము హరించిపోయాయి. తాను ద్వేషించిన **"యేసు"** ను **దేవుని కుమారుడని** అనేక ప్రాంతంములలో సాక్ష్యమిచ్చాడు.

<u>ఉప్పు రుచినిస్తుంది:</u>

**క్రొత్త పాత్రలో ఉప్పు తీసుకొనివచ్చి, ఆ నీటి ఊటలో వేయగా నీరు మంచిదైపోయి, భూమి సారము కలిగినదిగా మారెను (2 రాజులు 2:22).** పాపపు ఊబిలో ఉన్నవారు శాపగ్రస్తమైన జీవితాన్ని గడుపుతూ ఉంటారు. వారి ప్రవర్తన అంతయూ అపవిత్రతో నిండియుంటుంది. అలాంటివారు దేవునితోను మానవులతోను సమాధానముగా ఉండలేరు. వారు స్వార్థపరులుగాను, అహంకార స్వభావమును కలిగిన వారుగాను ఉంటారు. అలాంటి వారి జీవతములు వాక్యమయున్న క్రీస్తుతో నింపబడినపుడు అది రుచికరమైన జీవితము అవుతుంది. వారి సాక్ష్యము పరిమళిస్తుంది.

దైవజనుడు చెడిపోయిన ఆ ఉటలో ఎప్పుడైతే ఉప్పు వేసాడో, ఆ నీరు రుచికరముగా మారినది. ప్రజలు అందరూ సంతోషించారు. భూమి సస్య శ్యామలమయింది. ఉప్పు - నీటిని రుచికరముగా మార్చినది. ప్రతి వంటకములోను తగుమాత్రం ఉప్పువేస్తేనే రుచిగా ఉంటుందని అందరికీ తెలుసు. ఉప్పులేని వంటకం రుచినివ్వదు కదా! అలాగే దేవుని వాక్యమైయున్న క్రీస్తు (ఉప్పు) ఒక వ్యక్తి జీవితంలో ప్రవేశించినపుడు అతడు అనేకులకు ఆశీర్వాదకరంగా ఉంటాడు; కారణం మోసకరమైన అతని హృదయమును క్రీస్తు శుద్ధిచేసినందు వలననే. యేసుక్రీస్తు ఎవరి జీవతంలో ప్రవేశిస్తాడో వారిజీవితం ఫలభరితంగా ఉంటుంది. వారు నశించబోవు లోకానికి దీవెనకరముగా ఉంటారు.

<u>ఉప్పు నిరుపయోగమైన దానిని ప్రయోజనకరముగా చేస్తుంది:</u>

**మీ సంభాషన ఉప్పు వేసినట్లు కృపాసహితముగా ఉండాలి (కొలస్సీ 4:6).** ఈ దినాలలో యేసు ప్రభువును విశ్వసించిన వారి మాటలు, ఆలోచనలు, దర్శనములు ఆయనను మహిమ పరచునట్లు లేకపోవుట శోచనీయం. దేవుని వాక్యముతో మీ హృదయము నింపబడియుంటే మీ ప్రవర్తన, మీ తలంపులు, మీ సంభాషణ దేవుని వాక్యానుసారమైనదిగాను, అనేకులకు ఆదర్శముగాను ఉంటాయి.

ఉప్పు వేయబడిన జీవితము ఇతరుల జీవితాలను ప్రభావితం చేస్తుంది. ఉప్పులేని జీవితం ఇతరులను పాడుచెస్తుంది. మీ సాక్ష్యము సమాజాన్ని ప్రభావితము చేయలేకపోతే, నిస్సారమైన ఉప్పువలె మీరు త్రొక్కివేయబడతారు. అలాంటి దుస్థితి క్రైస్తవులమని చెప్పుకుంటున్నవారికి కలుగకూడదని నా ప్రార్థన.

పెంతెకొస్తు పండుగ దినాన పరిశుద్ధాత్మ దేవుడు మేడగదిలో ఉన్నవారిని దర్శించినపుడు వారు క్రొత్త భాషలు మాట్లాడారు. జీవజలములు వారిలోనుండి ప్రవహించగా 3 వేల జీవితాలకు క్షేమాభివృద్ధి కలిగింది.

<u>**ఉప్పు భద్రపరుస్తుంది:**</u>

**క్రీస్తు యేసునందున్నవారికి ఏ శిక్షావిధియు లేదు (రోమా 8:1).** ఉప్పు ఒక పదార్థమును నిల్వ చేయుటకు దోహదపడుతుంది. ఈజిప్ట లాంటి దేశాలలో మృతదేహాలను (మమ్మీ) భద్రపరచడానికి వాడే పదార్థాలలో ఉప్పు ప్రముఖమైనదిగా చెప్పవచ్చు. నశించిపోయే మానవాళిని క్రీస్తు ఆయన కృపలో భద్రపరుస్తాడు. పాపము వలన వచ్చు జీతము మరణము కాగా, క్రీస్తును కలిగియున్నవారు నిత్యజీవానికి వారసులవుతారు. క్రీస్తు వారిని అంతం వరకు భద్రపరుస్తాడు. ఆయనకు అప్పగించబడిన దానిని అంతము వరకు కాపాడుటకు శక్తి గలవాడు **(2 తిమోతి 1:12).**

ప్రియులారా! లోకానికి ఉప్పయియున్న మీరు ఆత్మలభారంతో పరుగెత్తాలి. అప్పుడు మీ ప్రయాస, మీ ప్రవేశము వ్యర్థము కాదు. మీ జీవితం రుచికరమైనదిగా, స్వబుద్ధిని ఆధారము చేసికొననిదిగా, నశించిపోతున్న వారిని ప్రభువైన యేసుక్రీస్తు వైపు నడిపించేదిగా, ఇతరులకు క్షేమాభివృద్ధిని కలిగించునదిగా ఉండాలని నా ఆకాంక్ష. దేవుడు మిమ్మును దీవించును గాక!


## SCRIPTURAL NAMES OF JEHOVAH



*S.R. Tirugulla,* Church of Christ
Cheepurupalli, Vzm Dist. A.P.

| Sl.No. | Name | Referance | Meaning |
|---|---|---|---|
| 1. | Jehovah - Jireh | Gen. 22:14 | Jehovah will provide |
| 2. | Jehovah - Ropheca | Exo. 15:26 | Jehovah that health thee |
| 3. | Jehovah - Nissi | Exo. 17:15 | Jehovah my banner |
| 4. | Jehovah - Eloheka | Exo. 20:2,5,7 | Jehovah thy God |
| 5. | Jehovah - Mekaddishkem | Exo. 31:13 | Jehovah that doth sanctily you |
| 6. | Jehovah - Shalom | Judg. 6:24 | Jehovah send peace |
| 7. | Jehovah - Tsebahoth | I Sam. 1:3 | Jehovah of hosts |
| 8. | Jehovah - Heleyon | Psalm. 7:17 | Jehovah Most high |
| 9. | Jehovah - Rohi | Psalm. 23:1 | Jehovah my shepherd |
| 10. | Jehovah - Hoseenu | Psalm. 95:6 | Jehovah our maker |
| 11. | Jehovah - Eloheenu | Psalm. 99:5,8,9 | Jehovah our God |
| 12. | Jehovah - Tsidkenu | Jerm. 23:6 | Jehovah our rightourness |
| 13. | Jehovah - Shahmmah | Ezk. 48:35 | Jehovah is there |
| 14. | Jehovah - Elohay | Zech. 14:5 | Jehovah my god |

## ఓఫీర్ వివరణ తప్పు : జాన్ దేవదాస్



గత 'క్రైస్తవనాదు'లో 'నిమ్రోదు పిచ్చిలో ఓఫీర్' అని ఓ ఆర్టికల్ ఇచ్చాం. దానిపై హైద్రాబాద్‌కు చెందిన జాన్ దేవదాస్ ఇలా స్పందించారు.. నిమ్రోదు దేవ దూత కాడు. 'కూషు'కి కుమారుడు. ఇతని తాత 'హాము'. ముత్తాత 'నోవాహు'. నిమ్రోదు మానవుడు. ఇది బైబిలిస్తున్న సాక్ష్యం. ఆది 10:8, 1దిన. 1:10 మరియు మీకా 5:6లలో నిమ్రోదును గురించి కనబడుతుందన్నది జాన్ దేవదాస్ చెబుతున్నారు. బైబిల్లో లేనిది, సొంత ఊహల్లోంచి వచ్చింది ఏదైనా అది దుర్భోధే అంటుంటారు బైబిల్లో పట్టున్నవారు. ఇలాంటి విషయాల్లో బైబిలేం చెప్పిందో అన్నది మాత్రమే విశ్వాసులు ఎరగాలంటున్నారు. లేకుంటే మిమ్మల్ని మాటలతో బోల్తా కొట్టించి వారు తమ పబ్బం గడుపుకుంటారని హెచ్చరిస్తున్నారు లేఖనాలను మాత్రమే నమ్మేవారు మరియు వాటిని విశ్లేషిస్తూ బోధిస్తున్నవారు. విశ్వాసులూ.. జర జాగ్రత్త!

### పాఠకులకో విన్నపం..!

తమ బోధల్లో అన్నీ లేఖనానుకూలంగా చెప్పేవారే సద్భోధకులు. ప్రస్తుత బోధకుల బోధల్లో లేఖన భావములకు అనుకూల వ్యతిరేకాలు మిళితమై ఉంటున్నాయి. వాటిని లేఖనాలతో సరిచూసుకొంటూ ఏది సత్యము, ఏదసత్యమన్నది గమనించుకోవాల్సిన అవసరం అందరికీ ఉంది. 'క్రైస్తవనాదు' అదే చేస్తుంది. బోధకుల బోధల్లో లేఖనానుకూలంగా ఉన్న వాటినీ ప్రచురిస్తున్నాం. వ్యతిరేకంగా ఉన్న వాటిని గురించైతే అవెలా వ్యతిరేకమో తెలుపుతూ హెచ్చరిస్తున్నాం.

దేవుని వాక్యమే సత్యము. సత్యమే మనకన్నీ నేర్పుతుంది..స్వతంత్రుల్ని చేస్తుంది..ఘనంగా నడుపు తుంది. తుదకు పరలోక ప్రవేశాన్నిస్తుంది. అట్టి వాక్యాన్నిచ్చిన 'దేవునికి స్తోత్రము'.

-బ్రదర్ వైకెయార్

**విశాఖలో మే నెల 24న, 'ప్రపంచ ప్రార్థనా దినం'**
వివరాలు తదుపరి 'క్రైస్తవనాదు'ల్లో...

## విశాఖ క్రైస్తవ సంఘానికో ప్రత్యేక విజ్ఞప్తి

మన దేశ క్షేమాభివృద్ధి కొరకు ప్రతి ఆదివారం ఆరాధనల్లో రెండు ప్రత్యేకమైన ప్రార్థనా విన్నపములు గుర్తుచేసుకోగలరు

1) మన దేశమంతా దేవుని గూర్చిన జ్ఞానములోనికి రావాలని
2) ప్రభువు ఇచ్చిన ఆజ్ఞ - మీరు సర్వలోకమునకు వెళ్లి సర్వ సృష్టికి సువార్త ప్రకటించబడాలని
3) భారతదేశ ఐకమత్యం కొరకు ప్రార్థన చేయండి

– బిషప్ ఎం.ఎ.పాల్



**బైబిలుపై అనేకులకున్న సందేహాలను, ప్రశ్నలను పటాపంచలుగావించే.....దుర్బోధకులకు చెక్ పెట్టే....?! అనేక మర్మగర్భ వాక్య సారాంశాలు సులువుగా నేర్పే...**

# 'దేవుని జ్ఞానము చెప్పినదేమనగా '

# లెంట్...?

## 40 రోజుల ఉపవాసాలు?! ఎవరికోసం? ఎందుకోసం?!

(లెంట్ అనగా ఈస్టర్‌కు ముందు 40 రోజులు (ఆదివారము తప్ప) చేయు ఉపవాస దినములు. ఇది బుడిద బుధవారముతో ప్రారంభమౌతుంది.)

✣ బైబిల్‌లో ఉపవాసము చేయుమని ఉన్నదిగాని లెంటు ఆచరించమని లేదు.

✣ నామకార్థ క్రైస్తవులు కొన్ని సంఖ్యలను ప్రభువు కన్న ఎక్కువగా యెంచి పూజించుచున్నారు. ఆ సంఖ్యలేవనగా 3,7,40,50

✣ నోవాహు కాలంలో 40 దివారాత్రులు వర్షము కురిసినదని, యోనా కాలములో ఇంకా నలుబది దినములకు నినెవె పట్టణము గతించిపోవునని, మోషే సినాయి పర్వతము మీద నలుబది దినములు గడిపాడని, యేసు ప్రభువు అరణ్యములో నలువది దినములు ఉపవాసము ఉన్నాడని మొదలగు సందర్భములను ఆధారము చేసుకొని దీనిని మళ్ళింపబడినది.

✣ లెంటు అనునది క్రీ.శ. తొలినాళ్లలో ఉన్న వారు సృష్టించి నది గనుక నేడు ఎవ్వరూ అనుకరింప కూడనిది.

✣ నేటి దినాలలో క్రైస్తవ్యము మనుష్యులు కల్పించిన పద్ధతుల వైపుకు పూర్తిగా మళ్ళింపబడినది.

మనుష్య ఆచారములను ఖండించినందుకే ప్రభువు ద్వేషింపబడి సిలువ వేయబడ్డాడు. (ద్వితీ.9-22 వరకు)

✣ గలతి 5-9లో వ్రాయబడినట్లు పులిసిన పిండివంటి బైబిల్‌లో లేని ఒక్క ఆచారము భక్తి అంతటిని పాడు చేస్తుంది.

✣ ఒక వ్యక్తి తన భక్తి జీవితమును మత సంబంధమైన ఆచారముల మీద, మనుష్యులు కల్పించిన పద్ధతుల మీద కాక కేవలము వాక్యము మీదనే కట్టుకొనవలెను.

✣ బైబిల్‌లో లేని ఆచారములను అనుసరించువారు తమ్మును తామే మోసగించుకొనుచున్నారు.

✣ ప్రభువా, ప్రభువా అని పిలుచువారు పరలోక రాజ్యములో ప్రవేశింపరు గాని తండ్రి చిత్త ప్రకారము చేయువారే ప్రవేశించెదరు. అనగా ఉపవాసముండి ప్రార్థించుటే ముఖ్యము కాదు గాని, ఆయన ఆజ్ఞలను గైకొనుట అన్నిటికంటే ముఖ్యమైనది.

✣ విశ్వాసము ద్వారా రక్షింపబడిన వారికి దినములతో తేదీలతో పనిలేదు. దేవుని రాజ్యము, భోజనము, పాన మును కాదుగాని నీతియు సమాధానమును పరిశుద్ధాత్మ యందలి ఆనందమునైయున్నది.

✣ ఉపవాసమనునది సమయమును బట్టి, సందర్భమును బట్టి ఆ యా సమయాల్లో చేయునదేగాని క్రమముగా ప్రతివారము, ప్రతి సం॥ము చేయునది కాదు. బైబిల్‌లోని భక్తులెవ్వరూ వారమునకొకసారి కాని సంవత్సరమునకు ఒకసారి గాని చేసియుండలేదు.

✣ వినుటవలన విశ్వాసము కలుగును - వినుట క్రీస్తును గూర్చిన మాటవల్లనే గాని లెంటు ఆచారము వలన కాదు - రోమా 10:7.

✣ 1తిమోతి 3:15 సంఘము సత్యమునకు స్తంభమును ఆధారమునై యున్నది గాని తప్పు బోధలకు, ఆచారములకు కాదు.

✣ ఆహారపు అలవాట్లు మార్చుకొనుట వలన ఏ వ్యక్తియు దేవునికి దగ్గరగా రాలేడు. ప్రార్థన కేవలము 40 రోజులు చేయునది కాదు. ఉపవాస ప్రార్థన చేయుటకు ప్రత్యేకమైన పండుగలు రానవసరము లేదు. విశ్వాస జీవితానికి ప్రత్యేక సందర్భాలంటూ ఏవి ఉండవు.

✣ లెంటు అనుసరించిన మాత్రాన పరిశుద్ధులు కాజాలరు, అనుసరింపని వారు పాపులూ కారు.

✣ ఒక వ్యక్తి భక్తిలో ఎదుగుటన్నది అనుదిన ప్రక్రియయే గాని కేవలము 40 దినములలో మాత్రం కాదు.

✣ యధార్థమైన భక్తిని కోరువారు, మనుష్య ఆచారములను ప్రక్కన పెట్టి దేవుని వాక్యమునకు ప్రాధాన్యత నిత్తురు.

✣ లెంటు ప్రపంచవ్యాప్తంగా ప్రాచుర్యములోనికి వచ్చుటకు కారణము మనుష్యుల భక్తిహీనత వలననే కాని, బైబిల్ బోధించినందుకో లేక ప్రభువు మరియు అపొస్తలులు ఆచరించినందుకో కాదు.

✣ బైబిల్‌లో క్రిస్మస్‌ను గూర్చి, మట్లాదివారమును గూర్చి, మంచి శుక్రవారమును గూర్చి, ఈస్టర్ పండుగను గూర్చి వ్రాయబడియున్నది గనుక వాటిని జ్ఞాపకము చేసుకొనుట మంచిది. కాని, బూడిదె బుధవారమును, లెంటు ఉపవాసమును ఆచరించుట మాత్రమే గొప్ప భక్తి అన్న భ్రమను వీడాలి.

✣ ఇతరుల మరియు మనలో కొందరిలా 40 రోజులు రంగు రంగు బట్టలను వేసుకొంటూ కొన్ని పాపములను విడిచిపెట్టి 40 దినములు అనంతరం మరలా పాత జీవితములోనికి వెళ్ళిపోవుట భక్తి కారాదు. (2తిమోతి 3:14-17)

✣ క్రీస్తు రక్తము, విశ్వాసము, విధేయత, సత్యము, ప్రార్థన, మనలను పరిశుద్ధపరుచునే గాని లెంటు ఆచార సంబంధమైన మన క్రియలు, ఉపవాసము కాదు. (రోమా 8:5-8)

✣ మత్తయి 28:1-20లో ప్రభువు తన శిష్యులను పంపుచూ నేను మీకు ఏ ఏ సంగతులను ఆజ్ఞాపించితినో వాటన్నిటిని గైకొనవలెనని ప్రజలకు బోధించమని చెప్పాడే గాని మనుష్యులు కల్పించిన పద్ధతులను కాదు.

✣ లెంటు అను పదము బైబిల్‌లో ఎక్కడా మనకు కనబడదు. క్రొత్త నిబంధన సంఘంలో ఎక్కడా అలా జరగలేదు.

✣ కొందరు శుక్రవారములు అసలు మాట్లాడకుండా మూగదయ్యము పట్టినవారిలా మౌనముగా ఉందురు ఇది బుద్ధిహీనత కాదా?

✣ నేను చనిపోవుచున్నాను గనుక 40 రోజులు ఉపవాసముండండి అని ప్రభువు చెప్పలేదు. అపొస్తలులు అలా చేయలేదు. చేయమని చెప్పాలేదు. గనుక అట్టి ఆచారము తప్పు.

✣ ఒక వ్యక్తిని రక్షించేది సిలువ, ఉపవాసములు, ఆచారములు కావు. దేవుని వాక్యమే.

✣ విగ్రహాలను పూజించే తొలితరం వారు లేఖనావగాహన లోపంతో పెట్టిన ఈ ఆచారములను మనము అనుసరించకూడదన్నది ఎరుగుటయే వివేకం.

✣ మత్తయి 6:5-8,16-18 మరియు యెషయా 58 మొదలగు వాక్య భాగములలో ఉపవాస ప్రార్థన ఎలా చేయాలో స్పష్టంగా వ్రాయబడియున్నది.

✣ ఎఫెసి 5:11 'నిష్ఫలమైన అంధకార క్రియలలో పాలివారై యుండక వాటిని ఖండించుడి' అంటుంది.

✣ ఎఫెసి 2:8 ప్రకారము మానవ ప్రయత్నాలు, క్రియలు కాక దేవుని కృపను కోరుకోవాలంటుంది.

✣ బైబిల్ మారుమనస్సు పొందుమని చెపుతుంది కాని 40 రోజుల ఉపవాసము చేయమని కాదు.

✣ లూకా 7:29లో ఎవడైనా నన్ను వెంబడింపగోరిన యెడల ప్రతి దినము 'తన' సిలువనెత్తుకొని నన్ను వెంబడింపుడని ప్రభువు చెప్పాడే కాని సంవత్సరమునకు 40 రోజులని కాదు.

✣ ఉపవాసము, ప్రార్థన, కానుకలిచ్చుట అను మూడు విషయములలో వేషధారులుగా ఉండవద్దని ప్రభువు హెచ్చరించారు.

✣ సిగరెట్లు, బ్రాంది, మాంసము తదితర అనేకమైనవి కొంతకాలము మానివేయుట వలన మనము పరిశుద్ధులము కాలేము.

✣ ధర్మశాస్త్ర క్రియల మూలముగా ఎవడునూ నీతిమంతునిగా తీర్చబడదు కాని, విశ్వాసమూలముగానే తీర్చబడతాడన్నది బైబిలు బోధ.

✣ లేవీయకాండము 19:28 చనిపోయిన వారి కొరకు మీ దేహమును చీరుకొనకూడదని దేవుడు చెప్పాడు. దీనికి విరుద్ధంగా చేసేవారున్నారని వింటున్నాం.

✣ ఈస్టర్‌ను ఎదుర్కొనుటకు 40 రోజులు సిద్ధపడ నక్కరలేదు. నేడు రక్షణ దినము (2 కొరింథీ 6:2). దీనిని పొంది, నిరీక్షణతో ప్రభువును ఎదుర్కొనుటకు సిద్ధపడాలి.

✣ ఒక వ్యక్తి చేయు 40 రోజుల దీక్ష దేవుడు కోరినది కాదు. దైవచిత్తానుసారమైన దు:ఖము రక్షణార్థమైన మారుమనస్సును కలుగజేస్తుంది. దీక్షల వలన మారుమనస్సు వస్తుందా?

✣ అపొ.కా. 10:31లో చెరసాల నాయకుడు రక్షణ పొందుటకు నేనేమి చేయవలెనని అడుగగా భక్తులు - 40 రోజులు ఉపవాసముండమని చెప్పక ప్రభువైన యేసు నందు విశ్వాసముంచుము అప్పుడు రక్షణ పొందుదువని చెప్పారు.

ప్రియ పాఠకులు! పై విషయాలను గ్రహించి (ఆచారములను ఖండించిన ప్రభువును మతాచారులు ఎదురించి, సిలువ వేసినట్లు చేయక) వాక్యమునకు విధేయులై దేవుడు కోరిన భక్తిని అనుసరింతురని ప్రేమతో కోరుచున్నాము.

**- పాస్టర్ బాబ్ లూక్ గండి (తాడేపల్లిగూడెం)**

**పాఠకులకు!**

**పాస్టర్ బాబ్ లూక్ గండి (తాడేపల్లిగూడెం) పంపగా, విశాఖలోనున్న వారి బేతేల్ అసెంబ్లీ సంఘకాపరి ఈ ఆర్టికల్‌ను 'క్రైస్తవనాడు'కు అందించారు. కాస్త మార్పు చేర్పులతో ప్రచురించాం. ఎన్నో దుర్బోధలు 'సత్యము'పై దాడి చేస్తున్నాయి. వాటిని ఎదుర్కొనుటకు మనం ఎల్లప్పుడు సిద్ధంగానే ఉంటున్నాం.. ఇకపై కూడా ఉంటాం. దీనిపై మీకే ప్రశ్నలున్నా విశాఖ కార్యాలయానికి రాయగలరు. అడ్రసు : పోస్ట్‌బాక్స్ నెం. : 2, ఆదర్శనగర్, విశాఖ - 40. - ఎడిటర్**

**10వ, సంవత్సరంలో.. ప్రముఖ బోధకులనేకుల వాక్యానుసార వివరణలతో ప్రత్యేకంగా రూపుదిద్దుకోనుంది 'క్రైస్తవనాడు'.**

**దుర్బోధలకు చెక్ చెప్పే సద్బోధలతో.. అనేక మర్మగర్భ విషయాల వివరణలతో.. అనేక ప్రశ్నలకు, సందేహాలకు వాక్యానుసార జవాబులతో అనగా తిరిగి ప్రశ్నించలేని వివరణలతో.. మిమ్మల్ని సంభ్రమాశ్చర్యానికి గురి చేస్తుందన్నది మా నమ్మకం. ఇప్పటి వరకు ఏ క్రైస్తవ పత్రికా ఈ విధాన రూపుదిద్దుకోలేదన్న మీ అభినందనలు, ఆశీర్వాదాలు పొందేట్లు.. రాబోవు రోజుల్లో 'క్రైస్తవనాడు' మరెంతగానో అభివృద్ధి చెందాలని మీకన్పించేట్లు.. అందుకు మీ ప్రార్థనా సహకారాలు లభించేట్లు.. దేవుని వాక్యంలో ఉన్నదున్నట్లు.. సంచలనాత్మక దైవవాక్య భావాలను ఆలవోకగా పాఠకులందరికీ తగుమాత్రపు వెలకే లభించేట్లు.. రూపుదిద్దుకుంటోంది... 'క్రైస్తవనాడు' 10వ, సంవత్సర ప్రత్యేక సంచిక! నేడే మీ కాపీ రిజర్వు చేసుకోండి. మీ ఇంటికే వచ్చి మీ కుటుంబాన్ని అనేక దైవానుకూల సంగతులతో పలుకరిస్తుంది. 'క్రైస్తవనాడు' కొరకు మీ కుటుంబ ప్రార్థనల్లో గుర్తుచేసుకోమనవి - ప్రేమతో బ్రదర్ వై.కనకరాజు**

పాతనిబంధన - దేవుడే మనకు నివాసం,
కొత్త నిబంధన - మనమే దేవునికి ఆలయం.
అట్టి దేవున్ని మనం కలిగున్నందుకు.. 'దేవునికి స్తోత్రము'.

ఉచితం! ఉచితం! ఉచితం! ఉచితం! ఉచితం! ఉచితం! ఉచితం!

## ముత్యాల సరాలు తండ్రి - కొడుకులు

అనగనగా ఒక జమిందారు, ఆయనకిద్దరు కుమారులు. పెద్దవాడు మంచివాడు, తండ్రిమాట జవదాటడు. చిన్నవాడితోనే చిక్కంతా, దుడుకు మనిషి, దుష్ట సాంగత్యాలు, దురభ్యాసాలు, దుబారా ఖర్చు, చీటికీ మాటికీ తండ్రిని డబ్బులు అడగటమేమిటని నేరుగా తండ్రిని ఆస్తిలో తన భాగం పంచి యివ్వమని అడిగాడు. ఏ తండ్రీ అందుకిష్టపడడుకదా! గొడవలు జరిగాక చిన్నకొడుకు ఒత్తిడికి తండ్రి లొంగిపోయి ఆస్తి పంచిపెట్టాడు. ఇది మొదటి అంకం.

రెండవ అంకాన్ని పాఠకులు ఊహించుకోవచ్చు. అన్ని దుర్వసనాలూ ఉన్న చిన్న జమిందారు కోరికలు గుఱ్ఱాలనెక్కాయి. మద్యపానాలు, మదవతులూ, జూదాలూ, జులాయితనం, యింకనేం! కొండలు కరిగిపోవడం ఎంతసేపు! అన్నీ అయిపోయి అడుక్కుతినే స్థితి వచ్చింది. యితగాడు వెళ్ళిన దేశంలో క్షామం వచ్చింది. క్షేమం పోయింది. నిక్షేపంలాంటి బ్రతుకు నికృష్టమైపోయింది. మందలవాళ్ళు పందులకు పడవేసే తిండికోసం పోటీపడాల్సి వచ్చింది. అబ్బాయికి అప్పుడు కళ్ళు తెరచుకున్నాయి. జ్ఞానజ్యోతి వెలిగింది. 'ఛీ, వెధవ బ్రతుకు నా తండ్రి జమిందారు, యిప్పుడు తిరిగి వెళ్ళి పనివాడిగా చేర్చుకొమ్మని ప్రాధేయపడతాను' అనుకున్నాడు.

ఇది మూడవ అంకం. ఇంటికి బయలుదేరాడు చింపిరి జుత్తు, చిరుగుపాతలు, యేళ్ళ తరబడి ఎదురుచూస్తున్న తండ్రి దూరం నుండి నడచివస్తున్న పుత్రుడిని గుర్తుపట్టాడు. ఎదురు వెళ్ళేడు. కన్నీరు మున్నీరుకాగా కౌగలించుకున్నాడు. అనుకోని ఈ ప్రేమకు తల్లడిల్లిన కుర్రాడు తన పశ్చాత్తాపాన్ని ముందే స్థిరపరచుకొన్న మాటలలో వ్యక్తం చేశాడు. తండ్రికి గుండె తరుక్కుపోయింది. నూతన వస్త్రాలు, ఆభరణాలు, అలంకారాలు ధరింపచెయ్యమని పనివారికి పురమాయించాడు. చనిపోయిన చిన్న కొడుకు తిరిగి లేచాడని, తప్పిపోయినవాడు మళ్ళీ యిల్లు చేరాడని ప్రకటిస్తూ అందరికీ పెద్ద విందు చేశాడు.

ఇది ఒక భావగర్భితమైన ఉపమానం. జమిందారు దేవుడు. పెద్దకుమారుడు మంచివారికి సంకేతం. చిన్నవాడు పాపులకు ప్రతీక. ఈ కథలో ఒక నీతి వుంది. ఎంత పాపం చేసినవారైనా, వారు పశ్చాత్తాపపడితే దేవుడు క్షమిస్తాడు. స్వర్గంలో దేవతలతో సహా సర్వులూ సంతోషిస్తారు. ఇలాంటి నీతులు కోకొల్లలుగా ఉన్న పుస్తకం ఒకటుంది. అందులో యిలాంటి ఉపమాన బోధలు చెప్పిన యేసుక్రీస్తు జీవితగాధ వుంది. ఆయన సమకాలీనులు చేసిన వ్యాఖ్యలు, సద్విమర్శలు వున్నాయి. ఆయన శిష్యులు చేసిన మహత్కార్యాలు బోధలు ఉన్నాయి. 564 పేజీలు, మాకు వ్రాస్తే ఉచితంగా పంపిస్తాం.

**నిరీక్షణ**

ఇదీ అడ్రసు
పోస్ట్‌బాక్స్ నెం.608,సీతమ్మధార,
విశాఖపట్నం-13.

ఉచితం! ఉచితం! ఉచితం! ఉచితం! ఉచితం! ఉచితం! ఉచితం!

## చాకిరేవు

# భక్తి ముసుగులో పాపం

దేవున్ని మరియు యేసుక్రీస్తును ఆరాధించే విధానంలో బైబిలు వాక్యాలకు భిన్నంగా అనేకమంది కనబడుతున్నారు. ఎలా అన్పిస్తుందా?

### 'అర్పణ' ముసుగులో పాపం :

బైబిల్లో భక్తిముసుగులో పాపం చేసినవారున్నారు, కయీను భక్తిముసుగులో 'అర్పణ' చెల్లించవచ్చి, అసూయ పడి, కఠినుడై, నరహంతకుడై, దేవునితో గౌరవంగా మాట్లాడక దేశదిమ్మరి అయ్యాడు (ఆది4:5-16). 'అర్పణ' ఇదేనా? అందుకే పరిశుద్ధాత్మ దేవుడు (1యోహాను3:12) కయీను వంటివారమై యుండరాదు అని చెప్పాడు. మనం 'అర్పణ' విషయంలో జాగ్రత్త కలిగుండాలి. అననీయ సప్పీరాల 'అర్పణ' ఎలా ఉందో మనకు తెలుసు (అపో. 5:1-10). 'అర్పణ' విషయమై భక్తి ముసుగులో పరిశుద్ధాత్మను మోసగిస్తే ప్రాణాలే పోగొట్టుకున్నారు. జాగ్రత్త సుమా!

### 'ప్రవచనం' ముసుగులో పాపం :

బిలాము ప్రవచనం ముసుగులో తప్పుత్రోవలో నడిచి (యూదా :11వ.) దేవుడిచ్చిన ఘనతను మరచి, స్వచిత్తం గలవాడై, ఇశ్రాయేలీయులందరిచేత మంత్ర ప్రవక్త అనిపించుకుని, చివరికి అన్యుల చేతిలో చావు నొందాడు. గాడిద బోధచేత హెచ్చరించబడినా మరణం తప్పలేదు (సంఖ్యా 22:1-41, మీకా 6:5, 2పేతురు 2:15). నేటి సమాజంలో ప్రవచనం ముసుగులో అదేరీతి కొనసాగుతోంది. తద్వారా సంఘానికి కీడు జరుగుతోంది.

ఇలాంటి సంగతులు మీ ప్రాంతాల్లో జరుగుతున్నాయో లేదో కాస్త గమనించమని మనవి చేస్తున్నా. "ఒకామెకు ప్రవచనం వరం ఉందట?! నీవు 7వారాలు మీ యింట ప్రార్థన పెట్టించు అని చెప్పింది. ఆమె మాటను నమ్మినవారు వారి బాధలు, కష్టాలు పోతాయని ఆమె చెప్పినట్లే చేసారు. మరి పోవాలి కదా? వాళ్లు మరి ఎక్కువ కష్టాల్లో పడ్డారు!"

మరోకసారి ప్రవచనం గల స్త్రీ(?) - తన తోటి సహోదరునికి నిన్ను ప్రభువు సేవకు పిలుచుకుంటున్నాడు అని ప్రవచించింది. అంతకు ముందు అతను గజటెడ్ ఆఫీసర్. నీ ఉద్యోగము విడిచి సేవకు ప్రభువు పిలుస్తున్నాడు అన్నదామె ప్రవచనంగా. అది నిజమని నమ్మి అన్న అతడు సేవకు వెళ్లాడు. సేవ సాగలేదు, తుదకు ఉద్యోగమూ పోయె. మోసకరమైన ప్రవచనాల వల్ల అలాంటి సందర్భాల్లో.. వారికి ఉన్న విశ్వాసమూ పోతుంది. తుదకు ఎటూగాక ఎవర్నీ నమ్మలేక భ్రష్టులైపోయే అవకాశాలే ఎక్కువ. భక్తి ముసుగులో ఇదోరకమైన సోదె.

**'అయితే కడవరి దినములలో కొందరు అబద్ధికుల వేషధారణవలన మోసపరుచు ఆత్మలయందును దయ్యముల బోధయందును లక్ష్యముంచి, విశ్వాస భ్రష్టులగుదురని ఆత్మ తేటగా చెప్పుచున్నాడు'** (1తిమోతి 4:1,2).

### 'ఆరాధన' ముసుగులో పాపం :

ఈ మధ్య కాలంలో క్రైస్తవసభల్లో, మందిరాల్లో, ఆరాధన చేసుకుందాం, అంతాలేచి నిలబడండి అనడం పరిపాటి. ఆ తరువాత ఒకపాట నెమ్మదిగా ప్రారంభించి క్రమేపి, వాయిద్యాలస్థాయి, స్వరాలస్థాయి తీవ్రంగా పెంచి, జాతర్లలో, సంబరాల్లో, ఇతరులనేకులు ప్రవర్తించినట్లు ఊగుతుంటారు. ఆ స్థితిలో వస్త్రాలు స్థానభ్రంశం చెందుతున్నా కానుకోరు. ఇది ఎంతో సిగ్గుకరం!

లోకస్తులు తమ హృదయకోరికలను కోరుకున్న రీతిలో తీర్చుకునేట్లు క్రైస్తవ ఆరాధన ఉండుట జుగుప్సాకరం. ఆరాధన పేరుతో నాట్యం చేస్తూ, స్టెప్‌డాన్స్‌లేస్తూ తమ వికారాన్నంతా బయల్పరచుట హేయమైన సంగతి. ఆధ్యాత్మిక చింతన ఏమాత్రం కనబర్చక మోహపు చూపులు గలవారిని సంతోషింపజేసేట్లు యవ్వనస్తుల డాన్సులుండుట కడుశోచనీయం. మనకివి తగునా? అని ఎవరైనా ప్రశ్నిస్తే - 'దావీదు వలె నాట్యమండి' అంటూ దీనికి మోడరన్ వర్షిప్ అనే పేరూ అనేకచోట్ల పెడుతున్నారని వింటున్నాం.. ఇవన్నీ వాక్యభ్రష్టులు చేసే పని అంటారు వాక్యమెరిగినవారు. జుగుప్సాకరమైన అటువంటి డాన్సులకు అలవాటు పడినవారు మీ ప్రాంతాల్లో లేరంటారా? బైబిల్లో ఎలా ఉందో చూడాలి మరి.

**'జీవముగల దేవుని సంఘములో జనులేలాగు ప్రవర్తింపవలెనో అది నాకు తెలియవలెనని యీ సంగతులను నీకు వ్రాయుచున్నాను. ఆ సంఘము సత్యమునకు స్తంభమును ఆధారమునై యున్నది'** (1తిమోతి 3:15). ఈ వాక్య భావాన్ని వారికి బోధించిన బోధకులు సేవకులు, విశ్వాసులు పూర్తిగా మరచిపోయారు.

జరుగుతున్న పెద్ద సభల్లో ముందుగా కొన్ని పాటలు, తరువాత ఒక కొరియోగ్రఫీ పేరుతో డాన్స్ బేబి డ్యాన్స్ కార్యక్రమం. ఆ తరువాత మరల ఒక పాట - డ్యాన్స్, అదీ ఆడ, మగ, చేతులు పట్టుకొని ఇష్టాను సారంగా గెంతుతూ నాట్యమాడడం ఎంత బాధాకరం? మరెంత విచారకరం? ఆలోచించాలి! సభల్లో, కూటాల్లో, సంఘాల్లో ఇటువంటి అనేకమైన సంగతులకు సమయం ఎంతైనా వెచ్చిస్తారు. కాని, వాక్యానికి మాత్రం సమయం ఎక్కువ ఉండక పోవడం కడుశోచనీయం. ఒకప్పుడు అలాంటి సభల్లో, కూటాల్లో బోధింపబడిన సంగతులవల్ల ప్రజలు విరిగి నలిగిన మనస్సు కలిగి, పశ్చాత్తాపంతో పాపాలు ఒప్పుకొని, రక్షణ అనుభవంలో ముందుకు సాగేవారని నేడనేకమంది చెప్పుకొంటుంటారు.



బ్రదర్ సామ్యూల్ రాజు
విశాఖపట్నం.

ప్రభువు కోరుకునే ఆరాధన ఇదేనా? ...**'మన హృదయము యే యే విషయములలో మనయందు దోషారోపణ చేయునో ఆ యా విషయములలో ఆయన యెదుట మన హృదయములను సమ్మతిపరచుకొందము'** (1యోహాను 3:20, 1కొరింథీ 11:28, 11:31). అపొస్తులుడైన పౌలు చెప్పినట్లు మనం ఉంటేనే కదా బాగుండేది!

(వచ్చే 'క్రైస్తవనాడు'ల్లో ఇదే శీర్షికకు సంబంధించిన మిగతా అంశాలైన **'ప్రసంగాల ముసుగులో పాపం', 'పాటల ముసుగులో పాపం', 'పండగల ముసుగులో పాపం'** పాఠకులకు అందిస్తాం. పాఠకులైన మీరు కూడా ఈ శీర్షికకు మీ రచనలు పంపవచ్చు **- ఎడిటర్.)**

# సమస్తమూ మనకోసమే




పి. ఇమ్మానుయేలు,
చీఫ్ మేనేజరు(రిటైర్డ్)
భారతీయ స్టేట్ బ్యాంక్, విశాఖ.


ఊహకు సైతం అందనిది ఈ విశాల విశ్వం. అందులోని అణువణువూ దేవుని ఏకత్వాన్ని, గొప్పదనాన్ని, పాలనా పోషణా గుణాలను సూచిస్తున్నాయి. ఈ అండ పిండ బ్రహ్మాండాన్ని సృష్టించినది ఆ ప్రభువే కనుక అన్నింటిపై అధికారం, ఆధిపత్యం కూడా మరే జీవజాతికి లేనటువంటి అద్భుతమైన మేధాసంపత్తిని, ప్రతిభాపాట వాలను కేవలం మానవ జాతికే ఆయన అనుగ్రహించాడు. మానవుడు తన ప్రత్యేకతను నిలబెట్టుకోవాలని నిర్ధేశించాడు.

మానవ మనుగడకోసం దేవుడు ఈ సృష్టిలో చేసిన ఏర్పాట్లు ద్వారా సమస్త జీవరాసులూ మనుగడ సాగిస్తున్నాయి. నిజానికి ఈ సమస్త సృష్టి ఒక్క మానవుడికోసమంటే అందులో అతిశయోక్తి ఎంత మాత్రమూ లేదు. ఈ సృష్టిలో మానవ మనుగడకోసం ఆ దైవం ఆ సంఖ్యాక ఏర్పాట్లు చేశాడు. గాలిని, వెలుగునూ, వేడిని, పగటిని, రేయిని ఆయన సృష్టించాడు. మానవుల ఆయురారోగ్యాలు, సౌభాగ్య, దౌర్భాగ్యాలు ఆయన చేతుల్లోనే ఉన్నాయి. వారి జీవన్మరణాలు కూడ ఆయన గుప్పిట్లోనే ఉన్నాయి. మొరలు వినే వాడు, అవసరాలు తీర్చేవాడు. అన్నీ ఆయనే. అండనిచ్చేవాడు ఆశ్రయం కల్పించేవాడు ఆయనే. అసలు ఇదీ, అదీ అని ఏమిటి? మానవుడు ఈ ప్రపంచంలో శాంతి సౌభాగ్యాలతో సుఖసంతోషాలతో జీవితం గడపడంతేచాలు పరలోక జీవితంలో శాశ్వత సాఫల్యం పొందడానికి కావలసిన సకల ఏర్పాట్లనూ చేశాడు. సాధనాలు సమకూర్చాడు. మరి, ఇన్ని ఉపకారాలు పొందిన మానవుడు వాటిని ప్రసాదించిన దేవునికి కృతజ్ఞతలు చెల్లించాల్సిన అవసరం లేదా? ఇన్ని అనుగ్రహాలు, ఇన్ని ఉపకారాలు కురిపించిన ప్రభువును కాదని మరొకరి సేవలో తరించడం, మనోవాంఛల దాస్యంతో మునిగితేలడం భావ్యమా? మానవుడు సృష్టికర్తను మరచి ఇష్టారాజ్యంగా జీవిచడం వల్ల రెండు విధాలుగా నష్టపోతున్నాడు. ఒకటి. ఈ ప్రపంచంలో సుఖశాంతులు లేకుండా మానసిక అసంతృప్తికిలోనై భారంగా జీవితం వెళ్లబుచ్చుతున్నాడు. ఊటచేలమలను వాకిట్లో ఉంచుకొని ఎండమావుల వెంట పరుగెడుతున్నాడు. అన్ని జీవరాసులు కన్నా శ్రేష్ట స్థానంలో ఉండి, బుద్ధీ, జ్ఞానాలకు అజ్ఞానపు పరదా కప్పి, హీన స్థాయికి దిగజారిపోతున్నాడు. రెండవది అంతకన్నా భయంకరమైనది పరలోకవైఫల్యం. ఏదో ఒక విధంగా ఇహలోక జీవితం గట్టెక్కినా, శాశ్వతమైన అనంతమైన పరలోక జీవితంలో చేదు అనుభవమే ఎదురు కానుంది. కనుక ఇహలోక జీవితంలో బుద్ధిని ఉపయోగించి, మంచి మార్గంలో నడిస్తేనే రేపటి పరలోక జీవితం సఫలమౌతుంది. ముళ్ళ విత్తనం నాటి మల్లే పూలను ఆశించడం అవివేకమే తప్ప మరేంకాదు. ఇక్కడి నడవడి ఆచరణలను బట్టే అక్కడి ప్రతిఫలం ఆధారపడి ఉంటుంది. అందుకని బుద్ధి జీవి అయిన మానవుడు దైవ చింతనకు ప్రసాదించిన జ్ఞానాన్ని స్వేచ్ఛను సద్వినియోగం చేసుకొంటూ, దైవాదేశాలు దేవుని ఉపదేశాల వెలుగులో మనుగడ సాగిస్తే ఇహలోకంలోనూ పరలోకంలోనూ సార్థక జీవితం ప్రాప్తిస్తుంది. సాఫల్యం సిద్ధిస్తుంది. దేవుడు మిమ్మల్ని మీ కుటుంబాల్ని మెండుగా దీవించును గాక.


# మంత్ర, తంత్ర, గారడీలకు కేంద్రంగా... వీరున్నారా?



బ్రదర్ పి. ఐజక్, హైద్రాబాద్



బ్రదర్ పాస్టర్ ప్రవీణ్, బెల్లంపల్లి



డా. థామస్, రాజమండ్రి

## వీరు చెప్పేది, చేసేది బైబిలుకు అనుకూలమా వ్యతిరేకమా? ఇందుగల సత్యాసత్యాలేంటి?

'క్రైస్తవనాడు'లో బ్రదర్ వైకెయార్ వాక్యాను సారవివరణ 'అందరి' మేలుకోసం.. ● మోసాలు ఆరికట్టేందుకు ● తద్వారా వాక్యంలో బలపడేందుకు ● ఇతరులచే విమర్శింపబడకుండేట్లు క్రైస్తవజీవితాలుండేందుకు చదవండి! చదివించండి!! వీలున్నంత మందితో పంచుకోండి!!! : **వాక్యాసక్తిపరులు**

రెండు తెలుగు రాష్ట్రాల్లోనున్న అనేకులు 'క్రైస్తవనాడు' దృష్టిలో వీరే ఉన్నారా? ఇంకెవరూ లేరా? లేక 'క్రైస్తవనాడు' పక్షపాతం చూపుతోందా? అంటూ మరికొందరి పేర్లను మాకు తెలుపుతున్నారు. 'క్రైస్తవనాడు'కు ఇటువంటి పక్షపాతం లేదన్నది మా వ్రాతలే నిరూపిస్తాయని పాఠకులకు మరోసారి గుర్తుచేస్తున్నాం. ప్రతీవారి బోధల్లో మంచి, చెడులను బయల్పరుస్తూ లేఖనాల్లోగల దైవోద్దేశాలతో సరిచూస్తూ వివరిస్తాం. అందెట్టి సందేహం లేదు. మేం వ్రాసిందాన్ని మీరు కూడా పరీక్షించగలరు. మరిన్ని వివరాలు పాఠకుల ఆసక్తిని, స్పందననుబట్టి రాబోవు 'క్రైస్తవనాడు'ల్లో చదువగలరు.



బ్రదర్ శ్యామ్ కిషోర్, హైద్రాబాద్



పి.జె.స్టీఫెన్‌పాల్, విశాఖ.

క్రైస్తవులకు, సీనియర్ సిటిజన్స్‌కు రుణములపై ప్రత్యేక రాయితీ!

అమృత వర్షిణి మ్యాక్స్ లిమిటెడ్

సేవింగ్స్ & క్రెడిట్ సొసైటీ

మరిన్ని వివరములకు సంప్రదించండి.
ఫోన్ : 0891-6002999



డైరెక్టర్
సిహెచ్. ప్రభాకర్

అమృతవర్షిణి

మ్యూచువల్లి ఎయిడెడ్ కో - ఆపరేటివ్ థ్రిఫ్ట్ అండ్ క్రెడిట్ సొసైటీ లిమిటెడ్

రిజిష్టర్డ్ నెం. AMC/VSP/DCO 2012/3008 ఫోన్ : 0891-6002999

- మెంబర్లుగా చేర్చుకోబడును.
- డిపాజిట్లు స్వీకరించబడును.
- డిపాజిట్లపై నెలసరి ఆదాయం/
- పెన్షన్ పొందవచ్చును.
- డిపాజిట్లపై, భూములపై, బంగారు ఆభరణములపై రుణాలు ఇవ్వబడును.

| కాలం | వడ్డీ (%) |
|---|---|
| 12 నెలలు | 12 % |
| 24 నెలలు | 13 % |
| 36 నెలలు | 13.5 % |
| 48 నెలలు | 14 % |
| 60 నెలలు | 15 % |

సంప్రదించండి : ఆఫీస్ : ఫ్లాట్ నెం. 401, బొచ్చా స్క్వేర్. 5వ, అంతస్తు, బిర్లా జంక్షన్, మురళీనగర్, విశాఖపట్నం. ఫోన్ : 0891-6002999

# అపవిత్రత

- డా.జాయ్ చెరియన్
'యునైటెడ్ పీపుల్స్ ఫెలోషిప్',
రాం నగర్,
(హైద్రాబాద్)



నీవు నీ హృదయములో నుండి తొలగించుకొనవలసిన మరియొక పాపము **'అపవిత్రత'.** మనము ఆరాధించే దేవుడు పవిత్రుడు, నిర్దోషి, నిష్కల్మషుడు, పాపులలో చేరక ప్రత్యేకముగా ఉన్నావాడు కాబట్టి ఆయన పిల్లలమైన మనము ఆయనను పోలి పవిత్రముగా జీవించాలి. అపవిత్రుడు దేవుని రాజ్యమును స్వతంత్రించుకోలేడని అపో.పౌలు తన పత్రికలలో వ్రాస్తున్నాడు.

**'వ్యభిచారియైనను, అపవిత్రుడైనను, విగ్రహారాధికుడైయున్న లోభియైనను క్రీస్తు యొక్కయు దేవుని యొక్కయు రాజ్యమునకు హక్కుదారుడు కాడను సంగతి మీకు నిశ్చయముగా తెలియును.'** (ఎఫెసీ 5:5)

కాబట్టి మన హృదయములో నుండి సమస్తమైన అపవిత్రతను తొలగించుకొని ప్రియులైన పిల్లలవలె దేవుని పోలి నడుచుకోవాలి. యేసు రక్తము సమస్త దుర్నీతి నుండి మనలను పవిత్రులుగా చేస్తుంది.

**'మన పాపములను మనము ఒప్పుకొనినయెడల, ఆయన నమ్మదగినవాడును నీతిమంతుడును గనుక ఆయన మన పాపములను క్షమించి సమస్త దుర్నీతి నుండి మనలను పవిత్రులనుగా చేయును.'**

(1యోహాను 1:9)

మన గృహములోనైనా, మనము వేసికొనే బట్టలమీదైనా మురికి పడితే అది తొలగించుకొనే వరకు మనకు నెమ్మది ఉండదు. దానిని పోగొట్టుకోవడానికి ఎన్నో ప్రయత్నములు చేస్తాము. ఆలాగుననే నీ హృదయము ఎప్పుడూ పవిత్రముగా ఉండాలనే తపన నీకుండాలి. దేవుడు విశ్వాసిని గొఱ్ఱెలతో పోల్చాడు. ఎందుకంటే గొఱ్ఱెకు ఏదైనా మురికి అంటితే ఎన్ని ప్రయత్నములు చేసైనా దానిని వదిలించుకుంటుంది. కొందరు కడిగిందే కడుగుతు శుభ్రపరిచిందే శుభ్రపరుస్తు బాహ్యమైన పవిత్రత కొరకు ప్రయాసపడుతుంటారు. పరిశుద్ధాత్మకు ఆలయమైన నీ హృదయమును పవిత్రముగా కాపాడుకోవడానికి ఇంకెంత ప్రయాసపడాలి. ప్రతి ఉదయముననే యేసురక్త ప్రోక్షణ క్రిందకు రావాలి. ఈ పాప ప్రపంచములో ఇహలోక మాలిన్యము నిన్నంటకుండ పవిత్రునిగా కాపాడుమని ప్రార్థించాలి.

**'అగ్నిలోనుండి లాగినట్టు కొందరిని రక్షించుడి, శరీరసంబంధమైనవారి అపవిత్ర ప్రవర్తనకు ఏ మాత్రము నొప్పుకొనక దానిని అసహ్యించుకొనుచు భయముతో కొందరిని కరుణించుడి.'** (యూదా 1:23)

మానవుని శరీరమునకు ఆత్మకు మధ్య ఎప్పుడూ పోరాటమే ఉంటుంది. పరిశుద్ధాత్మచేత నింపబడినప్పుడు శరీరేచ్ఛలను జయించి ఆత్మానుసారముగా నడుచుకుంటారు. దైవకార్యములకు ప్రాముఖ్యత ఇస్తారు.

**'ఆత్మానుసారముగా నడుచుకొనుడి, అప్పుడు మీరు శరీరేచ్ఛను నెరవేర్చరు. శరీరము ఆత్మకును ఆత్మ శరీరమునకును విరోధముగా అపేక్షించును. ఇవి యొకదానికొకటి వ్యతిరేకముగా ఉన్నవి గనుక మీరేవిచేయ నిచ్ఛయింతురో వాటిని చేయకుందురు.'**

(గలతీ 5:16,17)

ఉదయమే లేచి ప్రార్థించాలి, వాక్య ము చదవాలి, దైవ కార్యములు ఆసక్తితో చేయాలనే ఆశ నీకుంటుంది గాని శరీరము దానికి ఒప్పుకోదు. శరీరమును జయించాలంటే ఉపవాస ప్రార్థన చేయాలి. కొందరు క్రొత్త నిబంధనలో ఉపవాసముండే అవసరము లేదని అంటారు గాని యేసు ప్రభువే ఉపవాసముండి ప్రార్థిచాడు. నీ శరీరము పాపపు ఇచ్ఛలకు ప్రేరేపిస్తుంది గాని ఆత్మనియమము ద్వారా పాపపు ఇచ్ఛలను అణచివేస్తు ముందుకు సాగాలి. శరీర కార్యములు నీలో ఉంటే దేవుని రాజ్యమును స్వతంత్రించుకోలేవు. అందుకే ప్రార్థన చేస్తే - **'సమాధానకర్తయగు దేవుడు సాతానును మీ కాళ్లక్రింద శీఘ్రముగా చితుక త్రొక్కించును.'**

(రోమా 16:20)

అపవిత్రమైన తలంపులు పాపపు ఇచ్ఛలు నీలో ప్రవేశించినప్పుడే వాటిని అణచివేయాలి. మీ ఇంటికి దొంగ వస్తున్నాడంటే అతనిని ఆహ్వానించి టీ ఇచ్చి సోఫాలో కూర్చోబెడతావా? రాకుండ ఉండటానికి ఎంతో భద్రముగా తలుపుకు తాళము వేసి ఎన్నో జాగ్రత్తలు తీసుకుంటాము. వానిని తరిమి వేస్తాము. దొంగ దొంగతనము నాశనము కీడు చేయడానికే వస్తాడు. ఆలాగుననే సాతానుడు నీ హృదయ ములో ప్రవేశిస్తే దేవుడు నీకనుగ్రహించిన ప్రతి ఆశీర్వా దమును ఎత్తికొని పోతాడు. నిన్ను నష్టములోకి కీడులోకి నెట్టివేస్తాడు. కావున అపవిత్రమైన ఆలోచనలు చెరపెట్టి బంధించాలి. నీ తలంపులే క్రియారూపము దాల్చి నీ స్వభావము మారిపోతుంది. కాబట్టి ఎల్లప్పుడు పవిత్రమైన తలంపులతో నీ హృదయమును నింపుకోవాలి. అపవిత్రమైన మాటలు, అపవిత్రమైన క్రియలు, అపవిత్రమైన చూపులు మానుకోవాలి. నీ ఆత్మను దేహమును నశింపజేసి కీడు కలుగచేసే ప్రతి అపవిత్రమైన దానిని నీలో నుండి తొలగించుకోవాలి. నీ హృదయము నిండా దేవుని వాక్యము నింపుకుంటే పాపము జోలికి వెళ్లవు. ఆయన వాక్యము నిన్ను నిత్యము పరిశుద్ధమైన పవిత్రమైన మార్గములో నడిపిస్తుంది.

కొందరు యౌవనస్థులు అశ్లీల చిత్రములకు, అశ్లీల సాహిత్యమునకు బానిసలవుతారు. అది నీ కన్నుల గుండా ప్రవేశించి నీ హృదయమును అపవిత్రపరుస్తుంది. దాని ద్వారా నీ భవిష్యత్తు పాడవుతుంది. అందుకే అపో.పౌలు భక్తుడు జారత్వమునకు దూరముగా పారిపోవుడని హెచ్చరిస్తున్నాడు.

**'జారత్వమునకు దూరముగా పారిపోవుడి. మనుష్యుడు చేయు ప్రతి పాపమును దేహమునకు వెలుపల ఉన్నది గాని జారత్వము చేయువాడు తన సొంత శరీరమునకు హానికరముగా పాపము చేసియున్నాడు. మీ దేహము దేవునివలన మీకు అనుగ్రహింపబడి, మీలోనున్న పరిశుద్ధాత్మకు ఆలయమైయున్నదని మీరెరుగరా? మీరు మీ సొత్తు కారు, విలువపెట్టి కొనబడినవారు గనుక మీ దేహముతో దేవుని మహిమపరచుడి.'** (1 కొరింథీ 6:18-20)

మనము యేసు రక్తముతో కొనబడినవారము. మన విలువ ఎరిగి పాపము చేయడానికి భయపడాలి. క్షయమైన వెండి బంగారముల చేత మనము విమోచింపబడలేదు గాని పవిత్రుడైన యేసు రక్తము చేత విమోచింపబడ్డాము. అందుకే ఎల్లప్పుడు పవిత్రముగా జీవించాలి.

**'పితృపారంపర్యమైన మీ వ్యర్థప్రవర్తనను విడిచి పెట్టునట్లుగా వెండి బంగారముల వంటి క్షయ వస్తువుల చేత మీరు విమోచింపబడలేదుగాని అమూల్యమైన రక్తముచేత అనగా నిర్దోషమును నిష్కలంకమునగు గొఱ్ఱెపిల్ల వంటి క్రీస్తు రక్తముచేత, విమోచింప బడితిరని మీరెరుగుదురు గదా.'** (1 పేతురు 1:18,19)

**'నేను పరిశుద్ధుడనై యున్నాను గనుక మీరును పరిశుద్ధులై యుండుడని వ్రాయబడియున్నది. కాగా మీరు విధేయులగు పిల్లలై, మీ పూర్వపు అజ్ఞానదశలో మీకుండిన ఆశల ననుసరించి ప్రవర్తింపక మిమ్మును పిలిచినవాడు పరిశుద్ధుడైయున్న ప్రకారము మీరును సమస్త ప్రవర్తన యందు పరిశుద్ధులైయుండుడి.'** (1 పేతురు 1:14-16)

మన దేవుడు పరిశుద్ధుడు. పరిశుద్ధుడు, పరిశుద్ధుడు అని నిత్యము కోటానుకోట్ల దూతలు ఆయనను స్తుతిస్తున్నారు. కావున ఆయన పవిత్రమైన రక్తము చేత విమోచింపబడిన మనము పరిశుద్ధముగా జీవించాలి. అపవిత్రమైన కార్యములు చేయకుండా దేహముతో దేవుని మహిమపరచాలి.

**'మీరు దేవుని ఆలయమై యున్నారనియు, దేవుని ఆత్మ మీలో నివసించుచున్నాడనియు మీరెరుగరా? ఎవడైనను దేవుని ఆలయమును పాడుచేసిన యెడల దేవుడు వానిని పాడుచేయును. దేవుని ఆలయము పరిశుద్ధమైయున్నది; మీరు ఆ ఆలయమై యున్నారు.'** (1 కొరింథీ 3:16,17)

నీవు దేహమనే దేవుని ఆలయమును ఎప్పుడూ పవిత్రముగా కాపాడుకోవాలి. ఎవరైనా దేహమనే ఆలయమును పాడుచేస్తే అట్టివారిని దేవుడు పాడుచేస్తాడు. అంటువ్యాధులు సోకితే అట్టివారిని, ఇతరులకు ఆ వ్యాధులు అంటుకోకుండా క్వారంటైన్ హాస్పిటల్‌లో వేస్తారు. అలాగే పాపమనే అంటువ్యాధి నీకు సోకకుండ, నీలో ప్రవేశించకుండ అట్టివాటికి దూరముగా పారిపోవాలి.

**'మీరు పరిశుద్ధులగుటయే, అనగా మీరు జారత్వమునకు దూరముగా ఉండుటయే దేవుని చిత్తము. మీలో ప్రతివాడును, దేవుని ఎరుగని అన్యజనులవలె కామాభిలాషయందు కాక, పరిశుద్ధతయందును తన తన ఘటమును ఎట్లు కాపాడుకొనవలెనో అది యెరిగియుండుటయే దేవుని చిత్తము.'** (1థెస్సలో.4:3-5)

నీవు జారత్వమునకు దూరముగా ఉండటమే దేవుని చిత్తము. మంటి ఘటములైన మనలో దేవుడు తన మహిమైశ్వర్యమును నింపాలంటే ఏ విధమైన అపవిత్రత నీకు సోకకుండ నీ ప్రవర్తనను జాగ్రత్తగా కాపాడుకోవాలి. పరిశుద్ధమైన హృదయములోనే పరిశుద్ధాత్ముడు నివాసము చేస్తాడు.

కొందరు స్త్రీలు భర్తలను పాపము చేయడానికి ప్రేరేపిస్తారు. లంచము తీసుకురమ్మని అంటారు. లంచగొండితనము కూడ అపవిత్రతే. లంచగొండితనము నిన్ను అభివృద్ధిలోకి తీసుకురాదు.

**'మోసము చేసి తెచ్చుకున్న ఆహారము మనుష్యులకు బహు ఇంపుగా ఉండును. పిమ్మట వాని నోరు మంటితో నింపబడును.'** (సామెతలు 20:17)

ఇతరులను మోసగించి సంపాదించిన డబ్బు నీ ఇంట్లో ప్రవేశిస్తే అది నీకు శాపగ్రస్తమయిపోతుంది జాగ్రత్త! అపవిత్రత అంటే కేవలము జారత్వమనే కాదు. త్రాగడము, మితిమీరి తినడము, తిరుగుబోతుతనము, సోమరితనము, వదరుబోతుతనము, అతి నిద్ర ఇవన్ని కూడ నీ దేహమును చెరిపే అపవిత్రమైన కార్యములే. నీ దేహమును చెరిపేది ఏదైనా నీలో నుండి తొలగించుకోవాలి. ఈ రోజుల్లో యౌవనబిడ్డలు వైన్ షాపుల ముందు బారులు తీరి నిలబడుతున్నారు. త్రాగుడుకు మత్తుపదార్థములకు బానిసలైపోతున్నారు. అట్టి కుటుంబములలో ఏమి నెమ్మది ఉంటుంది? కొందరు మితిమీరి తిని వ్యాధిగ్రస్తులవుతున్నారు. తిండిమీద నియంత్రణ ఉండాలి. అనేకమంది డయాబెటిస్‌తో బాధపడుతున్నారు. వైద్యులేమంటున్నారంటే ఆహారపు అలవాట్లు మార్చుకొని చాలా మితముగా తినమంటున్నారు.

**'త్రాగుబోతులును తిండిపోతులును దరిద్రులగుదురు. నిద్రమత్తు చింపిగుడ్డలు ధరించుటకు కారణమగును.'**

(సామెతలు 23:21)

ఇన్ని రోజులు తిని త్రాగి నీ యిష్టానుసారముగా జీవించావేమో గాని ఇప్పుడు నిన్ను నీవు సరిచేసుకోవాలి. ప్రొద్దుతిరుగుడు పువ్వు సూర్యుని తట్టు తిరిగినట్లు నీవు నీతి సూర్యుడైన యేసుక్రీస్తు తట్టు తిరగాలి.

**'క్రీస్తు శరీరమందు శ్రమపడెను గనుక మీరును అట్టి మనస్సును ఆయుధముగా ధరించుకొనుడి. శరీర విషయములో శ్రమపడినవాడు శరీరమందు జీవించు మిగిలిన కాలము ఇకమీదట మనుజాశలను అనుసరించు కొనక, దేవుని ఇష్టానుసారముగానే నడుచు కొనునట్లు పాపముతో జోలి యిక నేమియులేక యుండును. మనము పోకిరిచేష్టలు, దురాశలు, మద్యపానము, అల్లరితో కూడిన ఆటపాటలు, త్రాగుబోతుల విందులు, చేయదగని విగ్రహపూజలు మొదలైనవాటియందు నడుచుకొనుచు, అన్యజనుల ఇష్టము నెరవేర్చుచుండుటకు గతించినకాలమే చాలును.'** (1 పేతురు 4:1-3)

ఇంత వరకు నీవు చేసిన అపవిత్రమైన హేయకార్యములను విడిచిపెట్టాలి. యేసురక్తము ద్వారా కడుగబడి క్రొత్త జీవితము జీవించు. నీవు పశ్చాత్తాప హృదయముతో ప్రార్థిస్తే పరిశుద్ధాత్మ దేవుడు నీవు పరిశుద్ధముగా జీవించడానికి సహాయం చేస్తాడు.

**'మీ అపవిత్రత యావత్తు పోవునట్లు నేను మీ మీద శుద్ధజలము చల్లుదును, మీ విగ్రహముల వలన మీకు కలిగిన అపవిత్రత అంతయు తీసివేసెదను. నూతన హదయము మీకిచ్చెదను, నూతన స్వభావము మీకు కలుగజేసెదను, రాతిగుండె మీలోనుండి తీసివేసి మంసపు గుండెను మీకిచ్చెదను. నా ఆత్మను మీయందుంచి, నా కట్టడల ననుసరించువారినిగాను నా విధులను గైకొనువారినిగాను మిమ్మును చేసెదను.'**

(యెహెజ్కేలు 36:25-27)

**ప్రార్థన :** ప్రభువా, అపవిత్రులు దేవుని రాజ్యమును స్వతంత్రించుకోలేరని, దేహమును పాడుచేసేవారిని నీవు పాడుచేస్తావని నీ వాక్యము నుండి నేర్చుకున్నాము. కాబట్టి సమస్తమైన దుర్నీతి నుండి అపవిత్రమైన కార్యముల నుండి మాకు విడుదల దయచేయి. పవిత్రముగా పరిశుద్ధముగా జీవిస్తు నీ కట్టడలు అనుసరించి నడవడానికి సహాయము చేయుమని యేసు నామములో అడుగుతున్నాము తండ్రీ. ఆమెన్!

విశాఖ ప్రాంత కాపర్లకు మాత్రమే!
సండేస్కూల్ గిఫ్ట్‌బాక్సులు వస్తున్నాయి...
సంప్రదించండి..!
– రెవ.విన్సెంట్ జకర్యా
సెల్ : 9948169747



రెవ.ఎ.ఆర్.స్టీవెన్‌సన్
సువార్త సంగీత పండుగలు
తేదీలు : 2015 మే 11,12
యలమంచిలి
కాలేజీ గ్రౌండ్స్, విశాఖ జిల్లా.
కన్వీనర్
పాస్టర్ కింగ్ సాల్మన్
ముఖ్య ప్రసంగీకులు : డా.బి.డేవిడ్ కిరణ్ కుమార్ గారు
'క్రైస్ట్ సాల్వేషన్ చర్చ్', అడ్డురోడ్డు, విశాఖ జిల్లా.

మీరు ఆశ్చర్యపోయే వివరణలతో భద్రపరచుకొనే విధంగా రూపుదిద్దుకోనున్న
'క్రైస్తవనాడు' 10వ, సం॥లో ప్రవేశిస్తున్న సంధర్భాన వెలువడే 'ప్రత్యేక సంచిక'
వచ్చే ఏడాది (ఈ ఆగస్టు)కి 'క్రైస్తవనాడు' పేపరు పదవ సంవత్సరాన అడుగిడుతోంది. అందుకు 'దేవునికి స్తోత్రము'. ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ రాష్ట్రాల్లోనున్న అన్ని జిల్లాల్లో 'క్రైస్తవనాడు' కుటుంబం ప్రర్యటించనుంది. మిమ్మల్ని కలుస్తుంది. ప్రత్యేక సంచికకు సంబంధించిన వివరాలను తెలుపుతుంది. మీ దగ్గర అందుకు సంబంధించిన వివరాలుంటే వాటిని సేకరిస్తుంది. ఆ సంచికలో ప్రచురిస్తుంది. అవేగాక బైబిలుకు సంబంధించిన ఎన్నో నూతనాంశాలను ఆ సంచికలో వాక్యానుసారంగా వివరిస్తుంది. అందుకు మీ ప్రార్థనా సహకారాలు తప్పనిసరి. మీ మీ కుటుంబ ప్రార్థనల్లో ఆ **'దశమ వార్షికోత్సవ ప్రత్యేక సంచిక'**ను గురించి గుర్తుచేసుకోవాలని కోరుతున్నాం.
**- ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ రాష్ట్రాల 'క్రైస్తవనాడు' కుటుంబం.**

